

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 25 జూన్ 2024 | 13పేజీలు


# మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యేది ఎవరో..?

- ఎవరికి వారు పైరవీలు..
- ఏ వర్గానికి దక్కుతుందో అని ఎదురు చూపు..
- వైస్ చైర్మన్ కోసం యువ నేతల పట్టు..








**సూర్య మెట్‌పల్లి:-**
మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఖాళీ అవడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులలో ఆశలు చిగురించాయి. కమిటీ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనని ఆ పార్టీ సీనియర్ నాయకులలో సందిగ్ధం నెలకొంది. పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ ఖాళీ అవడంతో పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు మండల నాయకులు ఎంతో ఆశతో ఉన్నారని వినికిడి.గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటి నుండి పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొనేందుకు పార్టీ కోసం ఎనలేని సేవలు అందించిన పలువురు సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీపై మొగ్గు చూపడంతో చైర్మన్ పదవీ ఎవరికి దక్కుతుందోనని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో పాటు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అయితే పట్టణ కాంగ్రెస్ లో వర్గాలు ఉండడంతో తమ వర్గానికి చెందిన వారికి మార్కెట్ పై పట్టు కావాలని వారికి సన్నిహితంగా ఉన్న నేతల వద్ద లభియింగ్ చేస్తూ తమ వర్గానికి చెందిన వారికి హామీలు ఇస్తున్నట్లు చర్చ జరుగుతుంది అయితే మార్కెట్ కమిటీ (మిగతా 2లో)



## ఎమ్మెల్యే పార్టీ మారటంపై వెల్లువెత్తుతున్న నిరసనలు

- జీవన్ రెడ్డి పార్టీ మారుతారని ఊహాగానాలు
- ఏంఎల్సి ఇంటికి మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య జగిత్యాల**
జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరిక పట్ల స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా అటు కాంగ్రెస్ నాయకులు నిరసన తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం వద్ద అభిమానుల తాకిడి నెలకొనడంతో పోలీసులు బారికెడ్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. జీవన్ రెడ్డి కి ఎలాంటి (మిగతా 2లో)



## మరమ్మత్తులకు నోచుకోని గొర్రెపల్లి చెరువులు

- పశువులకు నీరందలే..రైతులకు నష్టపరిహారం అందలె
- మరమ్మత్తులకు సాంక్షన్ ఇవ్వని సర్కార్..?

2లో..

**సూర్య మల్లాపూర్**




## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**సూర్య తంగళ్లపల్లి**
తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన తోకల రవి, లక్ష్మీల కుమార్తె తోకల సాక్షి (17), నేడు ప్రకటించిన ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలలో ఫెయిల్ అయిన కారణంగా, మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.



## కరీంనగర్ జిల్లా కలెక్టరుగా పమేలా సత్పతి

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఇటీవల జరిగిన బదిలీ రద్దు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో..







# మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యేది ఎవరో..?

**(మొదటి పేజి తరువాయి)**

చైర్మన్ పదవి తమనే వరిస్తుందని ఎవరికి వారు తమ సన్నిహితుల తో చెప్పుకోవడంతో ఇప్పుడది హాట్ టాపిక్ గా మారింది. అయితే మార్కెట్ కమిటీ లో వైస్ చైర్మన్ పదవి కోసం కూడా పదుల సంఖ్యలో ఆశావాహులు అండగా ఆ పదవి దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కచ్చితంగా తనకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ను కోరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా పీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేయడంతో పాటు తనకే మార్కెట్ కమిటీ పదవి వస్తుందని తనకు సుజిత్ రావు తో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు తనకు ఉన్నాయని పార్టీ కష్టకాలంలో పట్టణ అధ్యక్ష పదవిలో పార్టీ ఉనికి కోసం అప్పటి అధికార పార్టీ పై ఎన్నో పోరాటాలు చేశానని తనకే చైర్మన్ పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. జువ్వాడి వర్గానికి చెందిన గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మళ్లీ చైర్మన్ గా పగ్గాలు చేపడతారని సన్నిహత వర్గాలలో చర్చలు జరుగుతున్నాయి. మాజీ సింగిల్ విండో చైర్మన్ అల్లూరి మహేందర్ రెడ్డి కూడా మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ఉన్నట్లు జీవన్ రెడ్డి, నర్సింగరావు ఆశీస్సులు తనకు ఉన్నాయని సన్నిహితులు గుసగుసలాడుకుంటున్నారు. కొమిరెడ్డి వర్గానికి చెందిన మరో కాంగ్రెస్ నాయకుడు ఎం.డి రైసోద్దిన్ కూడా మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ఉన్నట్లు తనకు కొమిరెడ్డి కరంచంద్ ఆశీస్సులు ఉన్నాయని, తనకే చైర్మన్ పదవీ వస్తుందని ఆశతో ఉన్నాడు.

**వైస్ చైర్మన్ కోసం యువ నేతల పట్టు...?**

అయితే ఇంతవరకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం పోటీ నెలకొనడం మాత్రమే చూశాం కానీ వైస్ చైర్మన్ పదవి కోసం ఆశావాహులు పదుల సంఖ్యలో ఉన్నట్లు సమాచారం ఎవరికి వారు వారి నాయకుని వద్ద పైరవిలు చేస్తుండగా జువ్వాడి వర్గానికి చెందిన జువ్వాడి నర్సింగ రావుకు ప్రధాన అనుచరుడు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ సైతం వైస్ చైర్మన్ పదవి తనకు తప్ప మరెవరికీ ఇవ్వద్దని తాను పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని జువ్వాడి నర్సింగ రావును కోరినట్లు తెలుస్తోంది.మరో యువజన కాంగ్రెస్ నేత నిజామాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గోరమంతుల ప్రవీణ్ సైతం తనకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావాలని కాంగ్రెస్ ఇంచార్జ్ ను కోరినట్లు చర్చ జరుగుతుంది. తనకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు కూడా ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఎవరిని వరించబోతున్నాయో వేచి చూడాలి మరి..

# డంప్ యార్డ్ ను తొలగించండి.. కోతి రాంపూర్ ప్రజలను కాపాడండి

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి**

**సూర్య కరీంనగర్ జిల్లా**

కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని బైపాస్ రోడ్లో ఉన్న డంపు యార్డును శాశ్వతముగా తొలగించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు కోతి రాంపూర్ వాసులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సమస్యను విన్నవించి, డంపు యార్డు తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేసి , కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా నగరపాలక సంస్థలోనీ దాదాపు 60 డివిజన్లకు సంబంధించిన చెత్తను ఇక్కడి ప్రాంతానికి తరలిస్తున్నారని, జంతు వ్యర్థాలను , కళేబరాలను విచ్చలవిడిగా ఇక్కడి ప్రాంతంలో పారవేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా దంపు యార్డు చుట్టూ విస్తరించి ఉన్న పలు వాడలు, కోతి రాంపూర్ ప్రజానీకం దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పూర్తిగా ఇక్కడి ప్రాంతాలు తీవ్ర దుర్గంధభరితం గామారుతున్నాయన్నారు. దంపు యార్డ్ చెత్త చెదారం, జంతు కళేబరాలు, హాస్పిటల్ వ్యర్థాల వల్ల స్థానిక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, చెత్తాచె దారాన్ని కాల్చిన పొగ వల్ల ఇక్కడి ప్రజలకు శ్వాస కోస సమస్యలతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. . ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలో వేస్తున్న జంతు కళేబరాల వల్ల భరించలేని దుర్వాసన వస్తుందని, జంతు కళేబరాలను విచ్చలవిడిగా వేస్తున్న



వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు అలాగే రాంపూర్ పరిధిలో విలువైన భూములు కబ్జాకు గురవుత ున్నాయని, అధికార బలంతో తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించి, సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి 9వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఫిర్యాదు చేశారు. తొమ్మిదో డివిజన్లో జరుగు తున్న అక్రమ భూ దందాలపై, రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరపాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కిన బీజేవైఎం...

**- ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ నగరంలోని తెలంగాణ చౌక్ లో ఆందోళన చేపట్టింది. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న వైఖరిని నిర్వహిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పట్ల ముసలి కన్నీరు కార్చిందని, నిరుద్యోగులకు చేయూత నిస్తామని నేడు మొండి చేయి ఇచ్చిందని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని, అందుకే ఆ ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలకు గడిచిన నిరుద్యోగుల ఏ ఒక్క సమస్యలను పరిష్కరించలేదని, నిరుద్యోగులకు ప్రతినెల అందిస్తామన్న భృతి నేటికీ ఇవ్వలేకపోయిందన్నారు. లోగడ రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నీ నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గల మెత్తిన బీజేవైఎం నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం దాడి చేయించడం అమానుషమని, దీన్ని బీజేవైఎం జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశి, ఉపాధ్యక్షులు గుండరాపు సంపత్,అజయ్,తోట సాయి, అనిల్, ఇసపెల్లి మహేష్, ముత్తునూరు హరీష్ ,ఎడ్ల ప్రసన్న,శివ రెడ్డి, నాగసముద్రాల ప్రవీణ్, మునిగంటి కుమార్, ఉప్పరాపెల్లి శ్రీనివాస్ , పొన్నాల రాము,కుకట్ల రమేష్,శ్రీమంతుల అక్షయ్, సతీష్,వినయ్,ఎడ్ల సాగర్ ,వెంకటేష్,కిరణ్,సాయి చందు,ప్రవీణ్,అరవింద్,భారత్,నరేష్, శ్రీనివాస్ నాయక్,తణుకు సాయి,వెంకటేష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు..టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టరు గా పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా ప్రస్తుత కలెక్టర్ పమేలా సత్పతిని కొనసాగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో ఆమెను బదిలీ చేస్తూ ఆస్థానంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి పోస్టింగ్ ఇచ్చారు. కాని తాను భాద్యతలు తీసుకోలేదు.ఇదిలా ఉండగా సోమవారం ప్రస్తుత కలెక్టర్ పమేలా సత్పతిని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# ఎమ్మెల్యే పార్టీ మారటంపై వెల్లువెత్తుతున్న నిరసనలు

**(మొదటి పేజి తరువాయి)**

సమాచారం లేకుండా జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేను పార్టీలోకి తీసుకోవడం జీవన్ రెడ్డిని అవమానించడమే అని ఆయన అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాత్రం నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామని ప్రకటన విడుదల చేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు చేరుకుని మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబు జీవన్ రెడ్డిని జగిత్యాలలోని వారి నివాసంలో కలుసుకొని పరిస్థితిపై సమీక్షించారు. అయితే జీవన్ రెడ్డి బిజెపి లోకి మారనున్నట్టు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్ లు జీవన్ రెడ్డితో చర్చలు జరపడానికి వస్తున్నట్టు చర్చ జరుగుతుంది.

# మరమ్మత్తులకు నోచుకోని గొర్రెపల్లి చెరువులు

**సూర్య మల్లాపూర్**

గతేడాది క్రితం కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో చెరువులు తెగిపోయి నష్టం వాటిల్లిన విషయం విదితమే. మండలంలోని గొర్రెపల్లి గ్రామ కొత్త చెరువు కట్ట తెగిపోయి పంట పొలాల నష్టం, స్థానిక పాఠశాల కు తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లింది దీంతో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు చొరవ తీసుకుని మరమ్మత్తులకు అధికారులతో అంచనా వేయించి సుమారు 15లక్షల నిధులతో చెరువు కట్ట మరమ్మత్తులు చేయించారు. అయితే గతేడాది ప్రకృతి సృష్టించిన విళయతాండవానికి భారీ వర్షాలకు మళ్ళీ కొత్త చెరువు కట్ట, చాకలి కుంట తూము ద్వంసం అయ్యాయి దింతో పంట పోలాలు, రోడ్డు, స్మశాన వాటిక, హెూటల్, క్షౌరశాల షాప్ ఇలా చాలవరకు నష్టం వాటిల్లింది కాగా నష్టం వాటిల్లిన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు నివేదిక పంపాలని సూచించగా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపించారు. చెరువు పటిష్ఠంగా వుండటానికి గొర్రెపల్లి ప్రజలు కోరిన విధంగా వివిధ అంశాలతో సుమారు 75లక్షలుగా అంచనా వేసి ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వానికి పంపించినప్పటికి స్పందన కరువైంది. దింతో వేసవికాలంలో పశువులకు త్రాగు నీరు లేక చుట్టుపక్కల గ్రామాలకు తీసుకెళ్లిన దుస్థితి ఏర్పడింది. నీళ్లు నిలువ లేక పంట నష్టం రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెరువు కట్ట తెగిపోయి ఏడాది గడుస్తున్న మరమ్మత్తులకు ప్రభుత్వం శాంక్షన్ ఇవ్వకపోవడంతో గ్రామ ప్రజల్లో పలు రకాల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి కొత్త చెరువు కట్ట, చాకలి కుంట తూము లను మరమ్మత్తులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కరీంనగర్ లో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ కే రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పంపిణీ చేయనైనది ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెదిలి పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని జీవితంలో ఉపయోగపడే నైపుణ్యాలను పెంచుకోవాలని కళాశాలకు మంచి రిజల్ట్ తీసుకొచ్చి కరీంనగర్ బాలికల కళాశాలను రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు రామ్మోహన్,సతీష్ రెడ్డి నయముద్దీన్ పూజ,మాధవి లత,వెంకట్ రాజిరెడ్డి, శ్రీనివాసు రాధాకృష్ణ అధ్యాపకులు అధ్యాపకే సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే సమస్యలను సత్వరమే అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, పెండింగ్లో పెట్టకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 312 దరఖాస్తులు వచ్చాయి. కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయానికి సంబంధించిన దరఖాస్తులు 47, డిపిఓ కార్యాలయానికి 25, డీఈఓ కార్యాలయానికి 14, పోలీస్ కమిషనర్



కార్యాలయానికి 11, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 14, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 24, గంగాధర 10, తిమ్మాపూర్ 10, మానకొండూర్ తహసీల్దార్ కార్యాలయానికి 10, వారధి సొసైటీకి 13 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

అందరం కలిసి కరీంనగర్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. అధికారులంతా జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని పేర్కొన్నారు. సమన్వయంతో అందరం పనిచేయడం వల్ల పని ఒత్తిడి తగ్గుతుందని సూచించారు. సమస్యల పరిష్కారంతోపాటు జిల్లాను అభివృద్ధిలో ముందు ఉంచేందుకు అందరం శ్రమిద్దామని పేర్కొన్నారు. అధికారులంతా బాధ్యతయుతంగా పనిచేయాలని తెలిపారు.

## రోడ్డు నిర్మాణంలో అవకతవకలు...

**- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**- బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ**

**సూర్య గన్నేరువరం**



గుండ్లపల్లి – పొత్తూరు డబల్ రోడ్డు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని కావున కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ఇండ్లకు నష్టం జరుగుతుంది రోడ్డు ఎత్తుగా వేయడం వలన ఇండ్లు చెడిపోయే ప్రమాదం ఉంది అని అన్నారు. అదే విధంగా రోడ్డుకు ఇరువైపులా భూమి నష్టపోయినటువంటి రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు .కాంట్రాక్టర్ ఏ నాణ్యత లేకుండా తన ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. చెరువుల మట్టిని తీసుకుంటూ రోడ్డుకు వేస్తున్నారు. మండల అధికారులు వారి పైన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. కాంట్రాక్టర్ పైన తక్షణమే చర్య తీసుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ నష్టపోయిన ఇండ్లకు నష్టపోయి నటువంటి భూములకు నష్టపరిహారం వచ్చేవరకు వారికి వెన్నంటి ఉండి పోరాటం చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో గణేష్, మద్దూరి మహేష్, బోయిన హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులుకు నవధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువుల వాడకం పై అవగాహన కార్యక్రమం

**సూర్య సైదాపూర్**



సైదాపూర్ మండలం రామచంద్రాపూర్ గ్రామంలొ డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన చేసి, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి .యు మేనేజర్ సింధు మాట్లాడుతూ వేసవిలో పెసర, బబ్బెర, మినుములు, మొక్కజొన్న, గోధుమలు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, పిల్లి పెసర పెసర, జీలుగు మొదలైన నవధాన్య మరియు పచ్చి రొట్టఎరువులు దుక్కిలో చల్లుకొని రెండు,మూడు నీటి తడులు ఇచ్చి 45 రోజుల వయసులో పూత దశలో వాటిని భూమిలో కలియదన్నాలి. దీనివల్ల భూమిలో సూక్ష్మ పోషకాల లోపం తగ్గి రైతులు ఏ పంటలు వేసుకున్న వాటిలొ పోషక లోపాలు లేకుండా ఉంటాయి. పప్పు జాతి పంటల వేర్లలోని బోడిపల్లి వల్ల నత్రజని స్థిరీకరణ జరుగును. దీనివల్ల రైతులు నత్రజని వాడకం తగ్గి పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చును. నవధాన్య లేదా పచ్చి రొట్ట ఎరువులను భూమిలో కలియ దున్నడం వల్ల భూసారం పెరిగి, సూక్ష్మజీవులు అభివృద్ధి జరిగి, తేమ కలిగి ఉండును. అలాగే ఏ పంట వేసుకున్న అధిక దిగుబడులు వస్తాయని, దీనివల్ల రైతులు ఎరువులను తగ్గించుకోవచ్చును. అధిక పురుగు మందులు వాడడం వలన రైతులకు పెట్టుబడి పెరిగి పర్యావరణ కలుషితం కూడా ఎక్కువ అవుతుంది. అలాగే పంటకాలం అయిన తర్వాత పత్తిని తీసేసి పంట మార్పిడి చేసుకోవాలి .ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోవాలనీ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది విష్ణువు, దమయంతి,రమేష్,సాయి కిరణ్,తిరుపతి , శ్రీనివాస్, సోనీ, మమత, రజిత, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా ఆకుల ఉదయ్ నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఆకుల ఉదయ్ ను నియమిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ డీసీసీ కార్యాలయంలో ఉదయ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. నగరం లోని 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల లత ప్రకాష్ కుమారుడైన ఉదయ్ కాంగ్రెస్ పార్టీ లో యువత పట్ల ఉన్న ప్రాధాన్యత, రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, యువతకు విద్యా ఉపాధి రంగాలలో కల్పిస్తున్న అవకాశాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ యువత సమస్యలను తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి కృషి కృషి చేస్తానని పార్టీ అధిష్టానం నాకు ఇచ్చిన ఈ బాధ్యత పట్ల సంపూర్ణ విధేయతను విశ్వసనీయతను చాటుకుంటానని ఉదయ్ పేర్కొన్నారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, మానకొండూరు శాసనసభ్యులు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ లకు ఆకుల ఉదయ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## క్రీడా పాఠశాల ప్రవేశాల కోసం పోటీలు

**సూర్య, హుజురాబాద్**

హైదరాబాద్ లోని క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. ఈ పోటీలలో 34 మంది బాలబాలికలు వివిధ క్రీడల్లో పాల్గొన్నారని, మంగళవారం కూడా ఈ క్రీడలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు శోభారాణి, బొరగాల తిరుమల, పిడి లు ప్రవీణ్ కుమార్, చిరుత శ్రీనివాస్, కే. రేణుక, పిఈటిలు యేముల రవి కుమార్, భాగ్యలక్ష్మి, సొల్లు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపండి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని 22వ వార్డులో అపరిశుభ్రంగా ఉన్న మురికి కాలువల పట్ల మున్సిపల్ అధికారులు శ్రద్ధ వహించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. సోమవారం కాలనీవాసులు వెనిశెట్టి సాంబశివ, సతీష్, కళ్యాణి లు మాట్లాడుతూ మురికి కాలువల వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మురికి కాలువల వ్యర్థాలను తిరిగి అక్కడే సిబ్బంది వేయడం వల్ల దుర్వాసనతో పాటు పాములు వస్తున్నాయని వారు అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు.

**అక్రమ డబ్బాను తొలగించాలి....**

హుజురాబాద్ బస్టాండ్ లోని జమ్మికుంట రోడ్ లో గల అక్రమ డబ్బాలు తొలగించాలని, అక్రమంగా మద్యం సిట్టింగులు చేస్తూ ప్రయాణికులకు ఇబ్బంది పెడుతున్న వారిపై చర్య తీసుకోవాలని బస్టాండ్ దుకాణ సముదాయాల సంఘం నాయకులు తాటిపాముల రాకుమార్ కోరారు.

## ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మార్పును వ్యతిరేకిస్తూ నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మార్పును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు, మాజీ గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ నిరసన తెలియచేసినారు.ఈ నిరసన కార్యక్రంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నగర అధ్యక్షులు షౌకత్ అలీ, బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కార్పొరేటర్ వాల రమణా రావు, బీఆర్ఎస్ నాయకులు వోడ్నాల రాజు, నహీమ్, మాజీద్, దూలం సంపత్ గౌడ్, చుక్క శ్రీనివాస్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి సాయిరాం గార్డెన్స్ లో 25న మంగళవారం ఉదయం 10 గం.ల నుండి యువజన సర్వీసుల శాఖ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.60 కి పైగా కంపెనీలు 5000 కు పైగా ఉద్యోగాలు కల్పించే ఈ జాబ్ మేళాకు 0 నుండి పీజీ వరకు విద్యార్హత ఉన్నవారు అందరూ అర్హులేనని అన్నారు.ఈ జాబ్ మేళా మానకొండూర్ నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంత యువతకు ఓ సువర్ణ అవకాశం అని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు

### ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్, మక్త పల్లి, నల్లగొండ, మొగిలిపాలెం పోరండ్ల ,పొలంపల్లి, నుస్తులపూర్ గ్రామాలలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పై క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ , మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమామం లో మండల అధ్యక్షులు మొరపెల్లి రమణారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి గవ్వ రాజేందర్ రెడ్డి. మండల యువజన అధ్యక్షులు దైవల శ్రీకాంత్. ఎల్లారెడ్డి ,మండల ప్రధానకార్యదర్శి గూడ కమలాకర్, మండల కోఆర్డినేటర్ ఎం ఏ సమ్మద్, గ్రామ శాఖ ఉపాధక్షులు బైరి చంద్రమౌళి,మాజీ వార్డు సభ్యులు సోమయ్యగారి, అశోక్,ఈగ సాయికుమార్ పర్శరములు,రాజ్ కుమార్ బట్టు అఖిల్,రోహిత్,%వీణ% సమీర్ బబ్బిలి నిఖిల్,ప్రణీత్,కరణ్, నోమాన్, రాహుల్, లింగంపల్లి సాయికుమార్,మహేందర్, పాల్గొన్నారు.

## అక్రమ పట్టాను నిలిపేయాలి

**- ఉన్నతాధికారులు విచారించాలి**

**- ఒంటరి మహిళ ఆవేదన**

**సూర్య (సైదాపూర్) శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా, సైదాపూర్ మండలం, ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన గాజంగ్ల రాజయ్య తండ్రి మైసయ్యకి గల 212/ఆ/ 3 లో 20 గుంటలు, 212/ఇ/1 లో 16 గుంటలు, 231.Aలో 1.35 ఎకరాలు, 231/F 2.05 ఎకరాలు మొత్తం 4.36 ఎకరాలు వ్యవసాయ భూమి ఉండగా రాజయ్య కు గల ముగ్గురి సంతానంలో చిన్న కూతురు పొన్నాల సుమలత, కోడలు లేదా తన ఇద్దరు కుమారుల పేరున అక్రమంగా భూమి పట్టా చేసుకునేందుకు ఉపకరించారని తెలిసి సైదాపూర్ మండల కార్యాలయంలో తహసీల్దారుకు నిలుపుదల చేయాలని సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా తిరస్కరించి, సదరు వ్యక్తులకు నేడు పట్టా జరగనున్నదని అక్కడ కలవాలని, దరఖాస్తు వాపసిచ్చి వెనక్కి పంపించారు. ముగ్గురు సంతానంలో తండ్రి ఆస్తిలో తనకు వాటా ఉందని తెలిపారు. భర్తను కోల్పోయి ఒంట రిగా పిల్లలను పోషించు కుంటూ జీవనం కొనసాగిస్తున్న ఒంటరి మహిళ పట్టా మార్పిడిని నిలపాలని దరఖాస్తు చేసుకోగా తిరస్కరించిన తహసీల్దా రుపై చర్యలు తీసుకొని, ఉన్నతాధికారులు విచారణ చేసి, న్యాయం చేయా లని కోరారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని పాత్రికే యుల సమావేశంలో బాధితురాలు ఒంటరి మహిళ గాజర్ల సుజాత కోరారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 25 జూన్ 2024 4


# కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు బి ఆర్ ఎస్ పార్టీని వీడేది లేదు

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య -కోరుట్ల**

తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ ఎస్ పార్టీని వీడేది లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కల్లూరు రోడ్డు ప్రాంతంలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తాను ఒక ఆశయం తో ఒక లక్ష్యంతో రాజకీయాలలోకి వచ్చానని ఎట్టి పరిస్థితుల్లో పార్టీని వీడేది లేదని అన్నారు. తెలంగాణ తెచ్చింది, తెలంగాణ కాపాడింది, భవిష్యత్తులో తెలంగాణను నిలబెట్టేది కూడా టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.కొందరు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దొంగల లాగా రాత్రికి రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అలాగే నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే వెళ్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వంలో ఉండి కరెంటు, పెన్షన్, రుణమాఫీ గురించి ఎవరు కూడా మాట్లాడడం లేదన్నారు .ప్రభుత్వాన్ని కొందరు నాయకులు కుక్కలు చింపిన విస్తరి లాగా నాయకులు తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర హోం సహాయం మంత్రి బండి సంజయ్ నీట్ పరీక్షల గురించి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదని అన్నారు. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యవహారంపై ఆయన మాట్లాడుతూ



మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత డాక్టర్ సంజయ్ ని ఎంతో కష్టపడి గెలిపించుకొని జగిత్యాల నియోజక వర్గానికిఅధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన మాట మరిచిపోయారన్నారు. ఈ విషయమై తనను చాలా బాధకు గురి చేసిందని అన్నారు. తాను ఇలాంటి రాజకీయాల నాయకులతో పని చేస్తున్నానా అని అనిపించిందని అన్నారు. ఇది జరిగిన రాత్రి నుండి నాలో ఇంకా పట్టుదల పెరిగి నా కోరుట్ల నియోజక ప్రజలు నా మీద నమ్మకంతో గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల పక్షాన నిలుచని ఇలాంటి సన్యాసి రాజకీయ నాయకులతో కొట్లాడి తెలంగాణ కోసం నిలబడాలని నిర్ణయించుకున్నాను అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలకు వచ్చిన ఎమ్మెల్యేలు ఇలాంటి నీచమైన రాజకీయాలు చేయకుండా తెలంగాణ పునర్నిర్మాణం కోసం తమ వంతు పాత్ర పోషించారని అన్నారు. అలాగే రాష్ట్రంలో 60 లక్షల సభ్యత్వం గల పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు .ప్రజలు నమ్మకంతోనే మూడవసారి ఎన్నికలలో 39 మంది ఎమ్మెల్యేలను తెలంగాణ ప్రజలు గెలిపించుకున్నారని అది టిఆర్ఎస్ పార్టీ బలమని అన్నారు. ఇలాంటి పార్టీని తాను వీడుతున్నట్లు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఎట్టి పరిస్థితులలో పార్టీని వీడేది లేదని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ ,మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ ,సింగిరెడ్డి నరసారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించి, ఆస్పత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంతమంది డాక్టర్లు సిబ్బంది కావాలని, ఆసుపత్రి పూర్తిస్థాయిలో కానందున కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఆసుపత్రికి కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం వెటర్నరీ కళాశాల ను సందర్శించి కళాశాలలో మౌలిక వసతుల గురించి, వైద్య సిబ్బంది గురించి కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ లు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీత కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత కౌన్సిలర్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం మ్యాకల నర్సయ్య కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ గుండోజి శ్రీనివాస్ నాయకులు శీలం వేణుగోపాల్ ఆడేపు మధు ఏలేటి మహిపాల్ రెడ్డి గడ్డం వెంకటేష్,ముత్యాల గంగాధర్, జక్కుల ప్రసాద్, రియాజ్, బూరుగు రామస్వామి గౌడ్,ఐండ్ల గణేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సహాయం

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తరగతి గది వర్షంకు తడవడంతో పాటు,ఎండకు వేడి వస్తుందని విద్యార్థుల సౌకర్యార్థం రేకులు వేయడానికి గ్రామానికి చెందిన పుంద్ర విజయ్ రెడ్డి తన వంతుగా 5000/-రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పుంద్ర విజయ్ కు పాఠశాల కమిటీ మరియు పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల విడుదలకై ప్రజావాణిలో దరఖాస్తు..

**సూర్య, కోరుట్ల టౌన్**



రాష్ట్రం లోని డిగ్రీ కళాశాలల కు రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయక పోవడం తో కళాశాలలు ఆర్థికంగా నష్టాల్లో మునిగిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో తేది 19 జూన్ న హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో రాష్ట్ర స్థాయిలో శాంతి దీక్ష చేసినా ప్రభుత్వం నుండి స్పందన లేక పోవడం తో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు నిధుల విడుదల లేదా ప్రభుత్వం నిధులు విడుదల చెసే వరకు విద్యార్థుల నుండి పూర్తి ఫీజు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ప్రజావాణి లో జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ యదా రామ కృష్ణ, శాతవాహన యూనివర్సిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నలంద డిగ్రీ కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల ల సంఘం అధ్యక్షులు కోరుట్ల అరునోదయ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ పోతాని ప్రవీణ్ కుమార్,ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, జగిత్యాల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండంట్ ముసిపట్ల రాజేందర్, మెట్టుపల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండంట్ వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవం

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని పెద్దమ్మ దేవాలయ 15 వ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్య సాగర్ రావు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు అలువాల సత్యనారాయణ, కలాల అనిల్, పాతర్ల సత్యం, అలువాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పోగుల ఉమారాణి, ఎంబేరి నాగ భూషణం, నాయకులు తిరుమల గంగాధర్, నేమూరి భూమయ్య, వీరబత్తిని దశరథం, ఆడెపు మధు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ పాఠశాలలో ప్రవేశాలకు అర్హత పరీక్ష....

**సూర్య ఇబ్రహీంపట్నం..**

మండలంలోని నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం క్రీడ పాఠశాలలో ప్రవేశాలకు ఈనెల 25 న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఆనందరావు తెలిపారు.ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9.00 గంటలకు అర్హత పరీక్ష ప్రారంభం అవుతుందని 01-09-2015 నుండి 31-08-2016 తేది మధ్యలో జన్మించిన వారు అర్హులు అని తెలిపారు.ప్రవేశ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు ,బోనఫైడ్ ,డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ,గత సంవత్సరం ప్రోగ్రెస్ రిపోర్ట్, కుల ధ్రువీకరణ పత్రం, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎం రాజు %ూణ% జడ్పిహెచ్ఎస్ ఇబ్రహీంపట్నం, 944 11 830 35, వర్షకొండ %ూణ% అశోక్ 94 94 99 29 67, నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

## ఎస్పీ ని కలసిన ఎమ్మెల్యే సంజయ్..

**సూర్య మెట్‌పల్లి:-**



జగిత్యాల జిల్లా ఎస్పీగా నూతనంగా బదిలీపై వచ్చిన అశోక్ కుమార్ ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గం లోని పలు సమస్యల గురించి ఎస్పీకి వివరించారు.

## అయోధ్య రామ మందిర అర్చకుని మృతి పట్ల సంతాపం

**సూర్య జగిత్యాల**



అయోధ్యలో రామ మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య లక్ష్మీకాంత దీక్షిత్ మృతి పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు సోమవారం సంతాపం వెలిబుచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నాయకులు మాట్లాడుతూ కాశీ మహా పండితుడు, శ్రీరామ జన్మభూమి ప్రాణ ప్రతిష్ఠ ప్రధాన అర్చకుడైన ఆచార్య శ్రీ లక్ష్మీకాంత దీక్షిత్ నిష్క్రమణ ఆధ్యాత్మిక, సాహిత్య ప్రపంచానికి తీరని లోటు. సంస్కృత భాష, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవ ఎప్పటికీ గుర్తుండిపోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లూ, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరెందులా శ్రీనివాస్,బాషెట్టీ ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బషెట్టీ దుబ్బరజము, గధసు భూమన్న, మహేష్ సంపత్ రావు, రామచంద్రం, కొత్తకొండ బాలన్నా, శ్రీహరి ,శ్రీనివాస్ రావు, కిషన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం లోని చిన్న కొల్వాయి గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను సోమవారం బీర్పూర్ తహసీల్దార్ నరేష్, ఎ ఎస్సై రవీందర్ పట్టుకున్నారు. ట్రాక్టర్ ను సీజ్ చేసి బీర్పూర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తహసీల్దార్ నరేష్ తెలిపారు. బీర్పూర్ గ్రామానికి చెందిన అప్పాల ప్రభాకర్ గత కొంత కాలంగా అక్రమ ఇసుక దందా చేస్తున్నట్లు తహసీల్దార్ అన్నారు. ఆక్రమ ఇసుక ఎవరు తరలించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. వారితో పాటు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గిర్దావర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇసుక ఆక్రమ రవాణాకు అడ్డు కట్ట

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని గోదావరి సమీపం లో ఇసుక ఆక్రమ రవాణా చేయకుండా గోదావరి ఒడ్డున బీర్పూర్ తహసీల్దార్ నరేష్ సోమవారం కందకాలు తవ్వించారు. గోదావరి తీరమైన రంగాసాగర్. కమ్ము నూర్, రేకులపెల్లి, చిన్న కొల్వాయి ప్రాంతాల్లో కందకాలు తవ్వించినట్లు తహసీల్దార్ తెలిపారు. వారితో పాటు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ ప్రమాణాలు నాణ్యత పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారతీయ ప్రమాణాలు నాణ్యత వివరాల పట్ల జిల్లా అధికారులు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం భారతీయ ప్రమాణాలు నాణ్యత వివరాలపై జిల్లా అధికారులకు బి.ఐ.ఎస్ ప్రతినిధులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. బి.ఐ.ఎస్ ప్రతినిధులు జిల్లా అధికారులకు భారతీయ ప్రమాణాలు నాణ్యత వివరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయిలో చేసే టెండర్లు అభివృద్ధి పనుల



నిమిత్తం సామాగ్రి కొనుగోలు సమయంలో తప్పనిసరిగా భారతీయ ప్రమాణాలను పాటించాలని, నాణ్యమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేస్తున్న వస్తువులపై ఐఎస్ఐ ముద్రను గమనించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన పరికరాలను గుర్తించేందుకు బి.ఐ.ఎస్ కేర్ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. బంగారం కొనుగోలు సమయంలో నాణ్యతను పరిశీలించాలని, హాల్ మార్క్ హెచ్.యూ.ఐ.డి 6 సంఖ్యల నెంబర్ ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని అన్నారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కొనుగోలు సమయంలో ఆర్.యూ.సి. నెంబర్ పరిశీలించాలని అన్నారు. భారతీయ ప్రమాణాలు నాణ్యత వివరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో బి.ఐ.ఎస్ సంచాలకులు పి.వి. శ్రీకాంత్, సంయుక్త సంచాలకులు సవిత, ఎస్పీఓ ఈ.అభిసాయి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డీఓ బి.గంగయ్య లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

**- కాల్వ శ్రీరాంపూర్ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో ప్రభుత్వం అన్ని సౌకర్యాల వసతులు కల్పిస్తుందని, విద్యార్థులు ఆదర్శ పాఠశాలలను వినియోగించుకోవాలని కాల్వశ్రీరాంపూర్ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి అన్నారు. కాల్వశ్రీరా ంపూర్ మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాలలను జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి సోమవారం సందర్శించారు.మధ్యాహ్న భోజన పథకాన్ని, బాలికల వసతి గృహాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో కర్రీస్ బాగా ఉండటం లేదని కోడిగుడ్లు పెట్టడం లేదని విద్యార్థులు జెడ్పిటిసి దృష్టికి తీసుకురాగా విద్యార్థులకు నాణ్యమైన భోజ నాన్ని అందించాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ కు సూచించారు.ఈ సంద ర్భంగా జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం అన్ని హంగులతో ఏర్పాటుచేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులకు పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం దుస్తులు అందించడంతోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్య అందించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనం సరిగా ఉండడంలోని తమ దృష్టికి వచ్చిందని, విద్యార్థులకు మెనూ ప్రకారం గుడ్లు అందించడం లేదని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు కోడిగుడ్లు అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# మహిళ సాధికారతపై అవగాహన...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహిళ సాధికరత కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు మహి ళా సాధికారతపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయాఅరుణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లలపై వివక్షత చూపవద్దని, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్ట%శీ% (పి.సి.పి.ఎన్. డి.టి), బాల్య వివాహ నిషేధ చట్టం, సఖీ సేవలు, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ల ను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టులు జే. సూచరిత, సి.హెచ్ స్వప్న, గ్రామీణ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 పై అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రైవేట్ క్లీనిక్స్, హాస్పిటల్స్, డయోగ్నోస్టిక్స్ సెంటర్ ల సిబ్బందికి తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మేంట్ యాక్ట్-2010 పై అవగాహన కల్పించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం నందు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ %-%2010 పై నిర్వహించిన అవగాహన సమావేశంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (టి.బి) డాక్టర్ ఎ.రాజేశంతో కలిసి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (టి.బి) డాక్టర్ ఎ. రాజేశం మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేట్ క్లీనిక్స్, హాస్పిటల్స్, డయోగ్నోస్టిక్స్ సెంటర్ లలో క్లినికల్ ఎస్టాబ్లిష్మేంట్ సెల్ సిబ్బందికి, అధికారులకు అవగాహన కల్పించి, తీసుకోవాల్సిన చర్యలపైన పలు సూచనలు చేశారు. అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లలో చార్జీల పట్టికను (టారిఫ్ బోర్డ్),అందించబడే సేవలు, డాక్టర్లు, సిబ్బంది యొక్క పేర్లతో బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని హాస్పిటల్ లను రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని,రిజిస్ట్రేషన్ చేయించుకోని వారికి నోటీసులు ఇవ్వడం, పెనాల్టీ విధించడం, అవసరమైనచో సీజ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వి. వాణిశ్రీ,, డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ మధుకర్ రెడ్డి, రాష్ట్ర సిఈఏ సెల్ సభ్యుడు వేణు ప్రసాద్, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఓ టి.రాజేశం, ఎల్.టి వి.శ్రీనివాస్, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఆరు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వాటిని వేగవంతంగా పరిష్కరించడం జరుగుతుందని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ తెలిపారు. సోమవారం పెద్దపెల్లి జిల్లాలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయాలు, సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్దపల్లి జిల్లాలోని సెక్షన్ కార్యాలయాల్లో నాలుగు దరఖాస్తులు, సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయంలో రెండు దరఖాస్తులు ప్రజావాణి క్రింద స్వీకరించడం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# సజావుగా ముత్తారం మండల సభ

**- ఎంపీటీసీ, జడ్పిటిసిల పదవికాలం ముగింపు సమయం వచ్చిన పూర్తికాని మిషన్ భగీరథ పనులు**

**- సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన నాయకులు**

**- అన్ని సమస్యలు ఉన్నతాధికారల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా - ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య అధ్యక్షతన నిర్వహించిన మండలం సర్వసభ్య సమావేశం సజావుగా కొనసాగింది. సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో పనులు జరుగుతలేవని అధికారులపై మండల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముత్తారం మండలంలోని అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ పనులు పూర్తి కాకున్న మిషన్ భగీరథ ఏఈ ప్రణవ్ పనులు అన్ని పూర్తయినవని ప్రకటించడంతో అడవి శ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీ మాట్లాడుతూ మిషన్ భగీరథ ఏఈ ప్రణవును నిలదీస్తూ ఏ గ్రామాలలో మిషన్ భగీరథ పనులు పూర్తయినవి చెప్పండి అని నిలదీశారు. నీళ్లు సరిగ్గా రావడం లేదని అడివి శ్రీరాంపూర్ ఎంపీటీసీ మండిపడ్డారు. హరితహారం చెట్లను కరెంటు లైన్ కింద పెట్టవద్దని కరెంటు ఏయి ఫారెస్ట్ అధికారులను కోరాగ ఫారెస్ట్ బేగంపేట సెక్షన్ ఆఫీసర్ నరసయ్య చెట్లు పెట్టిన దాని మీదుగా కరెంటు లైన్లను గుంజ వద్దని కరెంటు అధికారులను కోరాడు. ఇకపై నుండి ఈ రెండు శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ సూచించారు. సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సరియైన జవాబు చెప్పి జవాబు దారిగా నిలవాలని, సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ హామీ ఇచ్చారు. ఇదే చివరి సర్వ సభ సమావేశం అని ఎంపిటిసిలు అందరూ ఇన్ని రోజులు నాకు సహాకరించినదుకు జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలన్నింటిని కలెక్టర్ దృష్టికి



తీసుకెళ్లి తొందరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని జెడ్పిటిసి చెలకల స్వర్ణలత అశోక్ యాదవ్ అన్నారు. ఎంపీటీసీ లందరికీ ఇదే చివరి సర్వసభ్య వీడ్కోలు సమావేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలిత, ఎంపీఓ వేణుమాధవ్, జడ్పిటిసి చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ సూదాటి రవీందర్ రావు, కరెంటు ఏఈ హనుమ దాస్ నాయక్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి నర్సయ్య, ఆర్టీసీ సిబ్బంది కర్క కొండల్ రెడ్డి, రెవెన్యు, పోలీస్ అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్షేమ అధికారుల పరీక్ష ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర వసతి గృహల సంక్షేమ అధికారుల పరీక్ష మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పగడ్బందీగా ప్రారంభమైంది. రెండు పూటలు జరిగిన పరీక్షకు మంథని కేంద్రానికి 150 మందిని కేటాయించారు. ఉదయం మధ్యాహ్నం 11 మంది హాజరు కాగా 40 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ చేరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. భారీ బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. విద్యార్థులను మెటల్ ల సహాయంతో తనిఖీ నిర్వహించి లోనికి పంపించారు. పరీక్ష జరుగుతున్న తీరును ఫ్లైయింగ్ స్క్వాడ్ , గోదావరిఖని అడిషనల్ డీసీపీ రాజ్, మంథిని సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు మధుసూదన్ రావు, దివ్య లు పర్యవేక్షించారు. ఉదయం ఇరువురు యువత సమయానికి రాకపోవడంతో పరీక్ష రాయడానికి అనుమతించలేదు. ఈ నెల 29 వరకు హాస్టల్ సంక్షేమ పరీక్ష జరుగుతాయి.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ -ప్రజావాణి లో 202 దరఖాస్తులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని



సూచించారు. రెవెన్యూ శాఖకు 91, ఉపాధి కల్పన శాఖకు 13, డీఆర్డీఓ 3, సిరిసిల్ల మున్సిపల్ 18, వేములవాడ మున్సిపల్ 3, ఎడి సర్వే 6, బి.సి.వెల్ఫేర్ 2, అగ్రికల్చర్ 2, ఎడ్యుకేషన్ 3, ఫారెస్ట్ 2, సివిల్ సప్లై 4, ఇరిగేషన్ 6, డి.ఎం. సివిల్ సప్లై 1, డి.ఎం.హెచ్. ఓ., 1, డి.పి. ఓ. 5, ఎక్సైజ్ 2, ఎస్సీ కార్పొరేషన్ 1, పంచాయితి రాజ్ 2, 2బి.హెచ్. కే. 2, ఎల్.డి.ఎం.1, సెస్ 8, ఎం.పి.డి. ఓ. ఇల్లంతకుంట 1, వేములవాడ 2, అర్.సి. ఓ. బి.సి. వెల్ఫేర్ 9, అర్.సి. ఓ. సోషల్ వెల్ఫేర్, 2, ఎస్.డి.సి.3, పోలీస్ 8, హాండ్లూమ్స్ %డ% టెక్టైల్స్ 1 ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 202 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ పూజారి గౌతమి బదిలీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి బదిలీ అయ్యారు. జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పూజారి గౌతమి ను హైదరాబాద్ మూసీ రివర్ డెవలప్మెంట్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టర్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని గత ఏడాది డిసెంబర్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోస్టింగ్ తీసుకున్న ఆమె జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా మొదటి సారి బాధ్యతలు చేపట్టారు. దాదాపు ఆరు నెలలకు పైగా జిల్లాలో అదనపు కలెక్టర్ గా గౌతమి సేవలు అందించారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం...

### -కాంగ్రెస్ పార్టీలో చేరడం పై బిఆర్ఎస్ శ్రేణుల నిరసన..

**సూర్య గంభీరావుపేట**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పై బిఆర్ఎస్ శ్రేణులుగంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై తెలంగాణ స్తూపం వద్ద సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి అన్ని విధాల లబ్ది పొంది ఎమ్మెల్యేగా గెలిచాక వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బగ్గుమన్నారు. ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్సం డైరెక్టర్ల గౌరినేని నారాయణ రావు ల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట్ యాదవ్ లింగన్న గారి దయాకర్ రావు కొమిరిశెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి గంధ్యడపు రాజు గోగలింగం యాదవ్ ధ్యానబోయిన రాజేందర్ చెవుల మల్లేశం యాదవ్ ఏ ఎగదండీ స్వామి కమ్మరి రాజారాం ఏనుగు కేశవరావు వహీద్ ఎడబోయిన రత్నాకర్ కిషన్ రావు దోశల రాజు వికాస్ బాబు బండ రమేష్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో వాహనాల ఖర్చులపై విచారణ జరిపించాలి

### - జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ లో వాహనాల రిపేరు,డీజిల్ ఖర్చులపై విచారణ జరిపించాలని పలువురు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కౌన్సిలర్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ లో పారిశుద్ధ నిర్వహణకు ఉపయోగిస్తున్న వాహనాల రిపేరు కోసం 10 లక్షల రూపాయల ఖర్చును కోరుతూ ఈ నెల 22న జరిగిన సర్వసభ్య సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారని కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అయితే గతంలో కూడా ఇవే వాహనాల రిపేరుకు ఐదు లక్షల రూపాయలను కౌన్సిల్ తీర్మానం మేరకు ఖర్చు చేశారని వారు వెల్లడించారు. మునిసిపల్ లో చైర్మన్ జిందం కళా చక్రపాణి ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. మునిసిపల్ లో జరుగుతున్న ఖర్చులపై విచారణ జరిపించాలని ఈ సందర్భంగా కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్లపల్లి రామానుజం, కుడిక్యాల రవి, నేరెళ్ల శైలజ, చిన్నమనేని కీర్తి కమలాకర్ రావు, రెడ్డి నాయక్ తో పాటు నేరేళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రజక సంఘాల కమ్యూనిటీ భవనాలకు భూమి పూజ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పలు కమ్యూనిటీ భవనాలకు పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి భూమి పూజ చేపట్టారు.ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నిధులు 20 లక్షలతో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్,బతుకమ్మ ఘాట్,ధోబి గల్లి ప్రాంతాలలో మూడు కమ్యూనిటీ హాల్లో నిర్మాణానికి సోమవారం పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురపాలక సంఘం అధ్యక్షురాలు కళా చక్రపాణి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రంలో అన్ని కులాల మతాల వర్గాల అభివృద్ధికి విశేష సేవలందించారని,అందులో భాగంగా తెలంగాణలో ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య తన నిధుల నుండి 20 లక్షల రూపాయలు రజక సంఘాల కమ్యూనిటీ భవనాలకు కేటాయించినట్లు తెలిపారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అన్ని వర్గాల కులాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్,కౌన్సిలర్ సభ్యులు వెల్దండి దేవదాసు, గుండ్ల పెల్లి రామానుజం,చొప్పదండి లలిత ప్రకాష్, కుడికాల రవికుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు దండు శ్రీనివాస్,రజక సంఘం జిల్లా యువజన విభాగ అధ్యక్షులు వద్నల విక్రమ్,మారుపాక శ్రీనివాస్,కాసర్ల మహేందర్,లచ్చయ్య,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసిన టెక్స్ టైల్ పార్క్ యజమానుల సంఘం

**సూర్య తంగళ్లపల్లి**



చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గా నూతన బాధ్యతలు చేపట్టిన శైలజా రామయ్యర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్ యజమానుల సంఘం నూతన కమిటీ అధ్యక్షులు అన్నల్దాస్ అనిల్, ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్, కోశాధికారి యెల్లె లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి కట్టెకోల శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు సెలక్షన్స్

### - ప్రారంభించిన తాసిల్దార్ పుష్పలత

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో నాలుగవ తరగతి ప్రవేశాలకే సెలక్షన్స్. మండలంలోని పిఈటిల ఆధ్వర్యంలో జరిగినది. ఇట్టి కార్యక్రమాన్ని మండల తాసిల్దార్ పుష్ప లత సోమవారం ప్రారంభించారు. ఇట్టి సెలక్షన్ల లో అర్హత సాధించిన విద్యార్థులు 28వ తేదీ సిరిసిల్ల స్టేడియంలో ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కాగలరని మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు కోరారు.. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉషారాణి , భూమయ్య , మధుకర్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన నూనె తిరుపతి అనే వ్యక్తి అనారోగ్య కారణం చేత మృతి చెందరు. చాలా నిరుపేద కుటుంబానికి చెందిన వారు అని తూడి లచ్చయ్య కి తెలుపగ వారు దహన సంస్కారాలు కు 10,000 రూపాయలు అందించరు. మృతుని కుటుంబ సభ్యులు అనంతపల్లి గ్రామ తూడి లచ్చన్న యువ సేన సభ్యులు కు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పిట్టల శంకర్ 50 సంవత్సరాల వ్యక్తి అదృష్టమైనట్లు కుటుంబ సభ్యులు చంద్రుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఆదివారం సాయంత్రం నుండి కనబడటం లేదని భార్య తులసి ఫిర్యాదు చేసారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.



## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దగ్దము

**సూర్య ముస్తాబాద్**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదివారం రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థము పుచ్చుకున్నాడు. దీనికి వ్యతిరేకంగా మండల కేంద్రములోని బిఆర్ఎస్ నాయకులు మండలములోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహము వద్ద సంజయికుమార్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ తన వ్యక్తిగత కుటుంబ లబ్ది కోసము పార్టీని వీడటం చాలా సిగ్గు చేటని అన్నారు.మరోసారి జగిత్యాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు.ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి,నవాజ్,చెవుల మల్లేశం,కొమ్ము బాలయ్య,శీలం స్వామి,మెంగాని మనోహర్, బైతి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి...

### - జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ నాయక్..

**సూర్య గంభీరావుపేట**



మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని గంభీరా వుపేట జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ వెంకట్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల విద్యార్థులచే మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనంగా మారిందని చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని వ్యసనాల పట్ల యువత దూరంగా ఉండాలని సూచించారు. అధ్యాపకులు శ్రీధర్ నాంపల్లి వెంకన్న శ్రీనివాస్ గజానంద్ పాపారావు కవిత సంతోష విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండం బల్దియాలో

# వివాదాస్పదంగా పారిశుద్ధ్య విభాగం

**- జీవిత కాలం పూర్తయిన వాహనాలతో నెట్టుకొస్తున్న అధికారులు**

**-డీజిల్ కుంభకోణంపై చర్యలు శూన్యం**

**-ఆ అధికారిని కాపాడుతున్నది ఎవరు?**



**సూర్య-గోదావరిఖని:** రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించిన అధికారిక వ్యవహారాల్లో నిత్యం ఏదో ఒక అంశం వివాదాస్పదం కావడం ఇక్కడ కొత్తేమీ కాదు. గతంలో అధికారులపై ఏమైనా అవినీతి ఆరోపణలు వస్తే వెంటనే చర్యలు తీసుకునే ఉన్నతాధికారులు, ఇప్పుడు మాత్రం చర్యలు తీసుకోవడానికి వెనుకంచే వేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా శానిటేషన్ విభాగానికి సంబంధించిన అధికారి ఒకరు కొంతకాలంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ఆ అనుమానాలకు మరింత బలం చేకూరుతుంది. డీజిల్ కుంభకోణం విషయంలో సదరు అధికారిపై అవినీతి ఆరోపణలు రావడమే కాకుండా, నగరపాలక సంస్థకు చెందిన వాహనాలు డీజిల్ లేక మధ్యలోనే ఆగిపోవడం, అక్కడికి వెళ్లి 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఇదేమిటని ప్రశ్నించినప్పటికీ ఎటువంటి చర్యలు లేవు. అంతేకాకుండా వాహనాలు లేకున్నా, నడవకున్నా రికార్డులు చేసి అద్దెలు తీసుకోవడం, అద్దె వాహనాల నెంబర్లపైనే డీజిల్ వినియోగం బిల్లు పెట్టడం, కొనుగోళ్ల పేర కోట్ల రూపాయల ఓచర్ బిల్లులు, కొవిడ్ పేర జరిగిన కొనుగోళ్లలో అనేక అవకతవకలు జరగడంతో విజిలెన్స్ అధికారులు విచారణలు చేపట్టిన సందర్భాలు ఇక్కడ లేకపోలేదు.



అధికారులు మారినా, ఇప్పటికీ పారిశుధ్య విభాగంలో అదే అవకతవకలు, అదే అవినీతి, అవే తప్పుడు లెక్కలు, అవే పెట్రోల్, డీజిల్ కుంభకోణాలు జరుగుతుండడం బాధాకరం అంటూ ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం, డిహెచ్ పీఎస్ నాయకులు ఏం.ఏ.గ ాాస్, మద్దెల దినేష్ సోమవారం రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడన జరగుతున్న అవినీతి, అక్రమాల చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని, ఎందుకు అవినీతి అధికారిని కాపాడుతున్నారంటూ వారు ప్రశ్నించడం కనిపించింది. దాదాపు 2007-08 సంవత్సరంలో కొనుగోలు చేసిన ట్రాక్టర్లు సరైన నిర్వహణ లేక ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడిపే పరిస్థితి దాపురించిందని, ఒక రెండు ట్రాక్టర్లు ఐతే మొత్తానికే షెడ్డులో మరమత్తులు చేయక తుప్పు పట్టిపోయినాయని మరొకటి జాకీ లేక ఆగిపోవడం జరిగిందని వారు కమిషనర్ దృష్టికి తీసుకోవచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం లో 50 డివిజన్లు ఉంటే ప్రస్తుతానికి 12 ట్రాక్టర్లు మాత్రమే నడుస్తున్నాయని వాటి జీవితకాలం కూడా పూర్తయ్యిందని తెలిపారు. ట్రాక్టర్ల కు రోజుకు ఐదు లీటర్లు, ఆరు రోజులకు 30 లీటర్ల డీజిల్ పోస్తుంటారు. ఉదయం 5 గంటల నుండి 12 గంటల వరకు ఇంజన్ ఆఫ్ చేయకుండా నిరంతరం వాహనాన్ని నడిపించాల్సి ఉంటుంది. అయితే ఈ డీజిల్ వ్యవహారాన్ని చూసే సదరధికారి వాహనాలకు జిపిఆర్ఎస్ ఏర్పాటు చేసి ఇంకా రీడింగ్ రాలేదని, డీజిల్ మరో రెండు రోజులు వరకు సరిపోతుందని, నిర్ణీత రోజులు గడిచినప్పటికీ డీజిల్ పోయకుండా సదరు అధికారి హుకుం జారి చేసి డ్రైవర్లను మానసిక వేధింపులకు గురి చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్లకు కనీసం యూనిఫామ్ ఇచ్చే పరిస్థితుల్లో నగరపాలక సంస్థ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఆటో ట్రాలీల నిర్వహణ కూడా సరిగా లేదని, వాహనాలకు రిపేర్లు వస్తె డ్రైవర్లను వేదించడం సరికాదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి ట్రాలీలకు రోజుకు 4లీటర్ల పెట్రోలు, వారం రోజులకు 24లీటర్లు పోయాలి, కానీ సదరు అధికారి డ్రైవర్లను వేధిస్తూ ఇంకా 18 లీటర్ల కు కుదించడం ఎవరికోసమని వారు ప్రశ్నించారు. సదరు అధికారి ఒక ప్రయివేట్ పెట్రోల్ బంక్ లో కూర్చొని రికార్డుల్లో రోజు 5 నుంచి 6 లీటర్లు, వారానికి 30 నుంచి 35 లీటర్ల రాసుకోవడం జరుగుతుందని అనేక ఆరోపణలు ఉన్నప్పటికి, స్వయంగా డ్రైవర్లు సైతం అధికారి రాస్తున్న రికార్డులలో సంతకం పెట్టకుండా ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సందర్భాలు ఉన్నప్పటికీ ఆ అధికారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గౌస్, దినేష్ ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సదురు అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే అతనికి అభయహస్తం ఇస్తున్నది ఎవరు అనేది నగరంలో చర్చనీయాంశంగా మారింది.

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని సూచించారు. అదే విధంగా ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారా, లేదా ఏదైనా సమస్య ఉందా అని దానికి నివేదికలను సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులపై వారంలో ఒకరోజు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లో అమలగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాకు వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు బదిలీ చేయడమే కాకుండా వాటిని వేగవంతంగా పరిష్కరించే విధంగా పనిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, మధు సుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## టాస్క్ భవనం ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలి....

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



టాస్క్ భవనం ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చే యాలని జిల్లా కలెక్టర్ కో య శ్రీ హర్ష సంబంధిత అధి కారులను సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా టాస్క్ భవనం ఆధునీకరణ పనులు ఉండాలని, టాస్క్ భవనం ప్రాంగణంలో డయాస్ స్టేజి, విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు గ్రానైట్ తో ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా భవన ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న టాస్క్ సెంటర్ రూమ్ పనులను, పైప్ లైన్, పిఓపి పనులు, విద్యుత్ పనులను పరిశీలించిన కలెక్టర్ టాస్క్ ఆధునీకరణ పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీపడవద్దని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. - ఈ ఈ. గిరీష్ బాబు, పి.ఆర్. - డి. ఈ. శంకరయ్య, ఏపీఎం సంపత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**- పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధులను నియంత్రణపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, మున్సిపాలిటీల్లో శానిటేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని నివారించాలని, మురికిగుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రజలు ఇండ్ల వద్ద పరిశుభ్రత పాటించాలని, బయట ఆహారం తీసుకోవద్దని తెలిపారు. వర్షాకాలంలో తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఎక్కడపడితే అక్కడ నీటిని తాగవద్దని సూచించారు. పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్ ను అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి కాకుండా ఏజెన్సీ వారికి అప్పగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిపిఓ రవీందర్, జడ్పి సిఈఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ అంజన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులకు నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. అన్ని నిర్ధారించుకున్న తర్వాతనే రిజిస్ట్రేషన్ అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు అన్ని రకాల పనులను సకాలంలో చెల్లించాలని ఆదేశించారు. పెండింగ్లో పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, మాస్ మీడియా అధికారి రంగారెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు రామ్ కిరణ్, కార్యదర్శి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక

**- నేషనల్ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ - వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ నియామకం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక ఈరోజు కర్ణాటక స్టేట్ బెంగళూరు సిటీలో నాలుగు రోజుల నుండి 29 రాష్ట్రాల కాపు సంఘాలు వివిధ పేర్లతో ఉన్న వివిధ హొదాలో ఉన్న అధ్యక్షులు అంటే రాష్ట్రాల నుండి హాజరై కుమార కృప అతిథి గృహములో నాలుగో రోజు ముఖ్య సమావేశము జరిగినది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగినది. ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక నేషనల్ కమిటీ చైర్మన్ గా కర్ణాటక స్టేట్ నుండి టి వేణుగోపాల్ నాయుడు, గౌరవ అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ నుండి తులసి రామ్ చంద్ర ప్రభు, తెలంగాణ నుండి ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక నేషనల్ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ కొండ





దేవయ్య పటేల్ ,
ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వర్కింగ్ ప్రెసిడెంట్ గా తెలంగాణ నుండి చల్ల హరి శంకర్ , తమిళనాడు నుండి గుణశేఖర్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ నుండి అమ్మ శ్రీనివాస్ నాయుడు , కర్ణాటక నుండి అరవ రామకృష్ణ , అడ్వైజర్ల కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు సెక్రటరీలు ఆర్గనైజింగ్ సెక్రెటరీ లను ఎన్నుకొని వారందరికీ చైర్మన్, నేషనల్ ప్రెసిడెంట చేతుల



మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. మొదటి కార్యవర్గ సమావేశంలో దేశంలో ఉన్న కాపుల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు ఎంపీలు రాజ్యసభ సభ్యులు లోకసభ సభ్యులు కేంద్ర మంత్రులను బెంగళూరు వేదిక ద్వారా రెండు మాసాలలో సన్మానించుకొని దేశంలో ఉన్న కాపులందరినీ ఒక తాటి మీదికి తీసుకువచ్చి కాపులందరూ ఆర్థికంగా రాజకీయంగా బలపడే విధంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించడం జరిగింది.

## నిర్మాణాల తొలగింపు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ కార్యా లయం ముందు గతంలో నిర్మించిన వివాదాస్పద నిర్మాణాలను సోమ వారం మున్సిపల్ అధికారులు జెసిబి తో తొలగించారు. హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు ప్రభుత్వ బాలికల పాఠశాల, ఏ.ఎస్.డబ్ల్యూ కార్యాలయాల ముందు రోడ్డుపై 10 షట్టర్ల నిర్మాణం కొంత మంది వ్యక్తులు చేశారు. ఈ నిర్మాణాల విషయంపై వివిధ పార్టీల నాయకులు అభ్యంతరాలు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ కమిషనర్ ఎందుకు ఆపడం లేదని బిజెపి నాయకులు బింగి కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్ కలెక్టర్ కు, కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కొన్ని రోజుల పాటు అనుమతి లేకుండా నిర్మాణాలను ఆపిఎ ేయాలని కమిషనర్ ఆదేశించడంతో నిర్మాణాలు ఆగిపోయాయి. కొన్నాళ్ల తర్వాత తిరిగి నిర్మాణాలు చేస్తుండడంతో పలు ప్రజా సంఘాలు బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో ఆగిపోయాయి. ఈ నిర్మాణాలు తమకు ఇబ్బంది కలిగిస్తాయని, 2023 సెప్టెంబర్ లో హాస్టల్ వార్డెన్లు సైతం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ వాటిని తొలగించకుండా మున్సిపల్ అధికారులు ప్రేక్షక పాత్ర వహించారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్ ఇటీవల కలెక్టర్ దృష్టికి, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా మంత్రి పొన్నం ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సోమవారం జెసిబి తో నిర్మాణాలను కూల్చివేశారు.

**అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటాం....**

గత ప్రభుత్వ హయాంలో హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో టిఆర్ఎస్ నాయకులు నిర్మించిన అక్రమ కట్టడాలను అడ్డుకుంటామని, వెంటనే మున్సిపల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఏ నిర్మాణం జరిగినా వాటిని తొలగించాలని మాజీ సర్పంచులు నేరెళ్ల మహేందర్ గౌడ్, బింగి కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు కొలిపాక శంకర్ లు అన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య రుద్రంగి**



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి కాం గ్రెస్ పార్టీలో చేరికపై నిరసన వ్యక్తం చేస్తూ రుద్రంగి మండల కేంద్ర ంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యేగా రెండు సార్లు అవకాశం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు మంచె రాజేశం, కంటి రెడ్డి, చెప్యాల గణేష్, కాదాసు లక్ష్మణ్, గొల్లెం నర్సింగ్, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర్, నరేష్, కొండయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న వెలమ సంక్షేమ సర్వసభ్య సమావేశం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఈనెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా వెలమ సంక్షేమ సంఘం సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిక్కాల రామారావు తెలిపారు.సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో జరిగే సర్వసభ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘ సభ్యులు సకాలంలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు.సంస్థ మనుగడకు అమూల్యమైన సలహాలు,సూచనలను ఇచ్చి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని చిక్కల రామారావు కోరారు.



## ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు, ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ పై రెండుసార్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్ కుమార్ పార్టీకి నమ్మకద్రోహం చేశారని ఇలాంటి వారిని రాబోయే ఎలక్షన్లలో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు. పార్టీ బీఫామ్ పై గెలిచిన సంజీవ్ కుమార్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మార్పుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆనాటి వ్యాఖ్యలను గుర్తు చేస్తూ పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టండి అని చెప్పిన వ్యక్తి నేడు దొంగసాటుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కొనుగోలు చేసే క్రమంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. తన వ్యక్తిగత ఇమేజ్తో గెలవలేని సంజయ్ కుమార్ ,పార్టీ కెసిఆర్ పై అభిమానంతో గెలిచారని,తనకు ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లన్న, ప్యాక్స్ ఛైర్మెన్ తిప్పని శ్రీనివాస్, మాజీ సెస్ డైరెక్టర్ దప్పుల అశోక్, మాజీ ఎంపీపీ చిలుక పెంటన్న, సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజు, మాజీ మండల అధ్యక్షులు మరాఠీ మల్లిక్,కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ , మాజీ సర్పంచ్ దుమ్మ ఆనంద్, ఎంపీటీసీలు మదాసు ప్రసాద్, దారం బాల్రెడ్డి, ఎండి ఇస్మాయిల్, కొమ్ము రమేష్,వివిధ గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఆందోళన...

**సూర్య పెద్దపల్లి**

గత ప్రభుత్వ హయాంలో డ్రా ద్వారా ఎంపిక చేసిన తమకు తక్షణమే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని రామగుండం నియోజక వర్గానికి చెందిన లబ్దిదారులు సోమవారం పెద్దపల్లి కలక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం తహసీల్దార్ డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం 660 మంది లబ్ధిదారులకు ఎంపిక చేశారని వాపోయారు. అప్పటి నుండి ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో సమ్మయ్య, జమీర్, దేవేందర్, రాజేష్, గోపి, మాధవి, చాయ, సుజాత, అనురాధ, పెద్దసంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగా 26న పాఠశాలలు బంద్

**- ABVP రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సకాలంలో పుస్తకాలు పంపిణీ చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల మీద చర్యలు తీసుకోవాలని ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 26న తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలలకు బంద్ కు పిలుపు ఇచ్చామని ABVP రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది విద్యార్థుల పోరాటాల ఫలితంగా ఏర్పడింది. రాష్ట్రంలో గతంలో టిఆర్ఎస్ 10 సంవత్సరాల విద్యారంగాన్ని విస్మరించడమే కాకుండా విద్యార్థులకు తీరని అన్యాయం చేసింది. రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాల నుంచి మొదలుకొని యూనివర్సిటీ స్థాయి వరకు అన్ని అవకతవకలే, సకాలంలో పాఠ్యపుస్తకాలు అందక పేద బడుగు బలహీన విద్యార్థులు చదువుకున్నటువంటి పాఠశాలలో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్న కనీసం విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విద్యారంగం పట్ల విద్యార్థుల పట్ల ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నటువంటి చిత్తశుద్ధి అర్థమవుతుంది. అలాగే ఈ ప్రభుత్వంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పూర్తిగా వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి. లక్షలు గా ఫీజులను దండుకుంటున్న అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకే అమ్ముడిపోయి వత్తాసు పలుకుతున్నారు. అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని అలాగే అధిక ఫీజులు దోపిడిని అరికట్టే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ABVP డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం అవడంతో ప్రైవేటు పాఠశాలలకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు ప్రభుత్వ పాఠశాలలో సకాలంలో పాఠ్యపుస్తకాలు అందక పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి %ూదీవూ% రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలకు బంద్ కు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. ఈ బంద్ లో ప్రతి ఒక్క పాఠశాల స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు బదిలీ.

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలంలోని 8 గ్రామాల పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి సోమవారం తెలిపారు.పోత్తురులో పని చేస్తున్న సాయి సుధ ను పత్తికుంటపల్లె కు,కిష్టారావుపల్లె లో పనిచేస్తున్న బి. శ్రీనివాస్ ను పొత్తురు కు,పత్తికుంటపల్లే లో పని చేస్తున్న చంద్ర శేఖర్ ను వెలీజీపూర్ కు,వేలీజీపూర్ లో పనిచేస్తున్న బాలరాజు ను తెనుగువారి పల్లేకు,తెనుగవారిపల్లే లో పని చేస్తున్న కే. శ్రీనివాస్ను వల్లంపట్ల కు,తాళ్లపల్లి లో పని చేస్తున్న ఎం. తిరుపతిని పెద్ద లింగాపూర్ కు,వల్లంపట్ల లో పని చేస్తున్న ఎల్. శ్రీనివాస్ కిష్టారావు పల్లే కు బదిలీ అయ్యారు. పెద్ద లింగాపూర్ లో పని చేస్తున్న రంజిత్ కు పోస్టింగ్ ఇవ్వలేదు.

**డిప్యూటేషన్స్ రద్దు చేసి బదిలీలు చేపట్టాలి.**

**మండల పం. కార్యదర్శుల సంఘం.**

మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శుల డిప్యూటేషన్ రద్దు చేసి బదిలీల ప్రక్రియ చేపట్టాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు ప్రకటనలో కోరారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ ల అభివృద్ధికై పలువురి కార్యదర్శులను డిప్యూటీషన్ లపై పంపారు. డిప్యూటీషన్ రద్దు చేయకుండానే ఆదివారం రాత్రి బదిలీలు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేయడం బాధాకరమన్నారు. గత 6నెలలుగా గ్రామ పంచాయతీల్లో నిధుల్లేక ట్రాక్టర్స్ లో డీజిల్, పలు ఖర్చులను సైతం అప్పులు చేసి ప్రజాఅభివృద్దే ధ్యేయంగా పనులు చేపట్టమన్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి డిప్యూటీషన్ రద్దు చేయాలని కోరారు.

## అత్యంత వైభవంగా దత్తాత్రేయ శత రుద్రాభిషేకం..

**సూర్య బోయినపల్లి.**



బోయినపల్లి మండలం వరద వెల్లి దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గుట్టపైన శృంగేరి వేద పండితుల ఆధ్వర్యంలో శత రుద్రాభిషేకము. పండితులు రత్నాకర్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం పూజలు నిర్వహించి దత్తాత్రేయుని రుద్రాభిషేకంలో పంచామృత అభిషేకములు,ఫల పుష్పాది అభిషేకములు, భజనలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో దత్త భక్తులు, దత్తాత్రే కమిటీ చైర్మన్, సభ్యులు,ప్రధాన పూజారి సంకేపల్లి రత్నాకర శర్మ , పండితులు భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యక ర్తలతో కలిసి జగిత్యాల తహసిల్ చౌరస్తా వద్ద సోమవారం ధర్నా చేపట్టి దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం జగిత్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్,మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సీనియర్ నాయకులు ఓరుగంటి రమణారావు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొనకున్న కెసిఆర్ పిలిచి మూడు సార్లు టికెట్ ఇచ్చారు.తల్లి పాలు



తాగి రొమ్ము మీద గుద్దినటువంటి సంజయ్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అని అన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీని మోసం చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే డా.సంజయ్ ని జగిత్యాలలో తిరుగనివ్వ మని.అలాంటి వారు బ్రతికున్న చచ్చిన శవంతో సమానమేనని అన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత చంటి పిల్లాడిలా పట్టుకుని కాలికి బట్ట కట్టకుండా తనే ఎమ్మెల్యే గా తిరిగి మూడు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి రెండు సార్లు ఎమ్మెల్యే గెలిపిస్తే నమ్మక ద్రోహానికి ఒక ప్రతిరూపం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ హరిచారణ్ రావు,జెడ్పీటీసీ నాగం భూమన్న,కెడిసీసీ జిల్లా మెంబర్ రాంచందర్ రావు,ఎంపీపీ సంధ్యారాణి,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,రాయికల్ మండల అధ్యక్షుడు కొల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు శీలం ప్రియాంక,ఉదయ శ్రీ,నాగేశ్వర్ రావు,పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, ఎంపీటీసీలు, సర్పంచ్లు,బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,పట్టణ మండల విభాగం నాయకులు,మహిళలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు యువత బానిస కావొద్దు

**- ఏసిపి వెంకటరమణ**

**సూర్య తిమ్మాపూర్**



మత్తు పదార్థాల నివారణకు యువత నడుంబించాలి తప్ప డ్రగ్స్ కు బానిస కాకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం డ్రగ్స్ పై యువతకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రాణాంతకమని మారుతున్న జీవన పరిస్థితులు ఆర్థిక సమస్యలతో అనేకమంది విద్యార్థులు యువత మత్తు బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలు నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు అవగాహన పెంపొందించు కోవాల న్నారు. మాదకద్రవ్యాలను తీసుకోవడంతో అనేక మానసిక శారీరక సమ స్యలు ఉత్పన్నమవుతాయని మాదకద్రవ్యాల నివారణకు యువత వాటి బారి న పడకుండా తగు కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అనంతరం షీ టీం సీఐ శ్రీలత మాట్లాడుతూ మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా ఈవిటీజింగ్ పాల్పడితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలియని వారికి తమ ఫోటోలను విధ మాధ్యమాలలో పంపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ స్వామి,డాక్టర్ శివకుమార్, ఎస్సై చేరాలు, కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర పంటలతో అధిక లాభాలు

**-ఎస్ఎల్ఎం ప్రాజెక్టు మేనేజర్ సతీష్ కుమార్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రధాన పంటలో రైతులు అంతర పంటలు వేసుకోవడం వల్ల అధిక లాభాలను సాధించవచ్చని బిసిఐ ఎస్ఎల్ఎం ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ కుమార్ అన్నారు. డబ్ల్యూ డబ్ల్యూఎఫ్ బిసిఐ కేశవాపూర్ ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రీజనరేటివ్ అగ్రికల్చర్ లో భాగంగా సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో పచ్చిరొట్ట ఎరువు తయారు చేసుకోవడంలో మెళకువలను ఆయన రైతులకు వివరించారు. గత నెల క్రితం సీర కొమురయ్య వ్యవసాయ క్షేత్రంలో నవధాన్యాలు చల్లడంతో ఏపుగా పెరిగిన మొక్కలను ఆయన తన సిబ్బంది, రైతులతో కలిసి పరిశీలించారు. గుబురుగా పెరిగిన నవధాన్యాల మొక్కలతో పచ్చిరొట్ట తయారు చేసే విధానాన్ని రైతులకు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ...పప్పు జాతి విత్తనాలతో పచ్చిరొట్ట ఎరువు తయారు చేసుకోవడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి, అధికంగా పంట దిగుబడులు వస్తాయన్నారు. పచ్చిరొట్ట తయారు చేసుకోవడం వల్ల భూసారం పెరుగుతుందని, రైతులు పూర్తిగా రసాయనక ఎరువుల వాడకం తగ్గించాలని ఆయన సూచించారు. పచ్చిరొట్టతో ఎరువుల తయారీ అనేది పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని, ఇది 'పర్యావరణహితకారి' అని సతీష్ కుమార్ తెలిపారు. పత్తితో పాటు ఇతర ప్రధాన పంటల్లో పెసరు, కందిని అంతర పంటలుగా వేయడం వల్ల రైతులు అధిక దిగుబడిన సాధించవచ్చని, ఆ దిశగా రైతులు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీఐ యూనిట్ మేనేజర్ సాయి ప్రకాష్ రెడ్డి, ప్లాంటేషన్ ఇంచార్జి విష్ణు, ఫీల్డ్ ఇంచార్జ్ తూండ్ల అరుణ, బిసిఐ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఢిల్లీలో ఎంపీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి ఎంపీగా ప్రమాణస్వీకారం చేయనున్న గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు సోమవారం ఢిల్లీలో కలిసి శు భాకాంక్షలు తెలిపారు. పార్లమెంటులో మంగళవారం ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లి నాయకులు ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బషీర్, వునుకొండ శ్రీధర్ పటేల్, మల్లిఖార్జున్ గౌడ్, హేమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య వీణవంక**

వీణవంక మండల పరిధిలో గల గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజ మానులు, వేరే మండలాల వారు ఎవరైన అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండల పరిధిలోని గ్రామాలలో విలేజ్ పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా ఉదయం పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ బి.నెం. టిఎస్ 02 1902/1903 గల ట్రాక్టర్ ఇసుకతో లోడ్ తో రాగా ఆ ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ లను ఇసుక రవాణా చేస్తున్న అనుమతి పత్రాలు ఉన్నాయా....? అని ప్రశ్నించగా ఏమి లేవని, దొంగతనంగా పోతిరెడ్డిపల్లి మానేరు వాగు లో నుండి తీసుకొని పోయి జమ్మికుంట పట్టణంలో అమ్మికుంటున్నామని తెలిపారు. ఆ ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ ను పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి డ్రైవర్ అయిన నందిపాట మహేష్, ఓనర్ రామంచ రాధ ఇద్దరి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## ప్రేమించుకున్నాక పెళ్లికి నిరాకరించారని ప్రేమ జంట ఆత్మాయత్నము

**సూర్య ముస్తాబాద్**



గూడెం గ్రామానికి చెందిన యువతి యువకులు ప్రేమించుకున్నాక కులాలు వేరని వారి తల్లదండ్రులు పెళ్లికి నిరాకరించారని ఓ ప్రేమ జంట ఆత్మయత్నానికి పాల్పడ్డా రు.కులాలు వేరు కావడంతో మా పెళ్లి ఇక కాదు అని నిర్ణయించుకొని ఇద్దరు కలిసి పురుగుల మందు సేవిం చారు.వారిద్దరినీ ఆస్పత్రికి తరలించిన క్రమమ ంలో.చికిత్స పొందుతూ యువకుడు పెంటం చందు 23 మృతి చెందా డు. దీనితో గూడెం గ్రామములో విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్రస్తుతం యువతి చికిత్స పొందుతూ ఉన్నదని స్థానికులు తెలిపారు.

## ఉద్యోగాల కోసం నిరుద్యోగుల ఆందోళన...

**- జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని గ్రంథాలయం ముందు నిరసన..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్ గ్రంథా లయం ముందు ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ తో పాటు డీఎస్సీ నిర్వహించి,46 జీవో వెంటనే రద్దు చేయాలని అన్నారు. గ్రూప్ వన్ మెయిన్స్ కు1:100 గ్రూప్ 2లో 2000 గ్రూప్ 3లో 3 వేల వరకు వరకు పోస్టులు పెంచాలని, డీఎస్సీలో ఉన్న పోస్టులను 25 వేలకు పెంచాలని జాబ్ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాజు సునీల్ వెంకటేష్, మధు భరత్ సాయి రాజశేఖర్ లావణ్య వర్షిని లతో పాటుపలువురు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ**

**సూర్య కోనరావుపేట**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. సోమవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో పారిశుధ్యం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.... ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ప్రతి గ్రామంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో, సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణకు మందుకు స్ప్రే చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డెంగ్యూ మలేరియా వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలన్నారు. పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ఎంపీడీవో శశికళ మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్, పంచాయతీ కార్యదర్శులు,ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50లక్షల ఎల్.ఓ.సి అందజేత...

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్...**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ తండా గ్రామానికి చెందిన భూక్య పూర్ణ అనే గిరిజన మహిళ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ క్రమంలో గిరిజన నాయకుడు అజ్మీరా భాస్కర్ నాయక్ సమస్య ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ కు వివరించగా హమీద్ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి హైదరాబాదులో ఆమెకు మెరుగైన వైద్య చికిత్స చేయించేందుకు కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50లక్షల రూపాయల ఎల్. ఓ.సి మంజూరి చేయించారు. సోమవారం రోజున హమీద్ నాయకులతో కలిసి బాధితురాలికి ఎల్.ఓ.సి అందజేశారు.ఈ సందర్భంగా భూక్యా పూర్ణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హమీద్ లకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు నాయకులు అంజగౌడ్ వెంకటయ్య సత్తయ్య ఒరగంటి నర్సింలు భూక్య రమేష్ మురళి నాయక్ ప్రభాకర్ నాంపల్లి లచ్చయ్య నాతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మహిళా మృతి

**సూర్య రాయికల్**

రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామం అటవీ ప్రాంతం లో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ దేవేందర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం క ట్కా పూర్ గ్రామానికి చెందిన ఆవుల పోశవ్వ(60) అనే మహిళ తేదీ 19-06-2024 రోజున పెన్షన్ డబ్బులు తీసుకుంటాను అని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.తేదీ 24-06-2024 రోజున ఉదయం 8 గంటలకు తట్లవాయి గ్రామ శివారులో మందోట సమీపంలో మృతురాలు శవం ఉండి కుళ్ళిన స్థితిలో ఉన్నదని గ్రామస్తుల ద్వారా తెలిసిందని, మృతురాలి కుమార్తె కుర్ర లక్ష్మి వెళ్లి చూసినది. మృతురాలు బహుశా ప్రమాదవశాత్తు పడిపోవడం వల్ల కానీ,మరే ఇతర కారణం వల్ల గానీ చనిపోయి ఉండవచ్చునని మృతురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఈ నెల 29 న అనంతగిరి పోచమ్మతల్లీ లడ్డు, పులిహోర విక్రయాలకై బహిరంగ వేలం.

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలం లోని అనంతగిరి పోచమ్మ తల్లీ ఆలయం లో లడ్డు, పులిహోర ప్రసాదము ల విక్రయాలు,కొబ్బరికాయ ముక్కల పోగు హక్కు పొందేందుకు ఈ నెల 29 న సీల్డ్ టెండర్ కం -బహిరంగ వేలం నిర్వహించతల పెట్టి నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి వెంకట మారుతి రావు సోమవారం ప్రకటనలో తెలిపారు.వేలం లో పాల్గొనే వారు ఏదేని జాతీయ బ్యాంకు నుండీ కార్యనిర్వహణ అధికారి అనంతగిరి పోచమ్మ దేవస్థానం పేరు పై డిడి తీసి సీల్డ్ టెండర్ ఫారం జత పరిచి 29 న ఉదయం 11.30 గంటల వరకు ఆలయ ఆదికారుల సమక్షంలో లో వేలం డబ్బా లో వేయాల్సి వుంటుందని, అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు వేలం ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు.ఈ వేలం కాల పరిమితి ఒక సంవత్సరం వరకు మాత్రమే వుంటుందన్నారు. లడ్డు, పులిహోర ప్రసాదల హక్కు కోసం రూ. లక్ష, కొబ్బరికాయల ముక్కల పోగు కోసం రూ.20 వేలను డిపాజిట్ చేయాల్సి వుంటుందని తెలిపారు.పలు షరతులు న్నాయన్నారు.

# సింగరేణి నైనీ ప్రాజెక్టుకు పూర్తి సహకారం

**-త్వరలోనే అటవీ భూమి బదలాయింపునకు అన్ని చర్యలు**

**-సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తిపై ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా సానుకూల స్పందన**

**-ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీ ఎఫ్తోనూ సీఎండీ భేటీ**

**-మూడు నెలల్లో నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం - సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో చేపట్టిన నైనీ బొగ్గు గని నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా, అలాగే నైనీ సమీపంలో నిర్మించతలపెట్టిన థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తింపు కోసం సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందుకోసం సోమవారం ఆయన ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనాతో ప్రత్యేకంగా సమావేశమై నైనీ బ్లాక్కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన విషయాన్ని.. అలాగే రెండో దశ అటవీ అనుమతుల్లో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సింగరేణి చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా వన్య ప్రాణి నిర్వహణ ప్రణాళికలో పొందుపరిచినట్లుగా రూ.39 కోట్లను కూడా డిపాజిట్ చేశామని.. దీంతో ఇప్పటి వరకు రూ.180 కోట్లను పూర్తిగా ప్రభుత్వానికి చెల్లించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రారంభం కోసం కావాల్సిన 783 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి బదలాయించాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో నైనీ ప్రాజెక్టుకు సమీపంలో 1600(2 %ఇ%800) మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా మాట్లాడుతూ.. సింగరేణి నైనీ ప్రాజెక్టు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను పూర్తిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అటవీ భూమిని వీలైనంత త్వరగా అప్పగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనంతరం ఆయన ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒడిశా ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్టక్షర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఇడ్కో ) ఛైర్మన్ హేమంత్ శర్మ ను కలిశారు. సింగరేణి త్వరలోనే నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి చేపట్టనుందని.. అయితే ఈ బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నైనీ గనికి 50 కిలోమీటర్ల దూరంలోనే 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు.. ఇందుకోసం సింగరేణి ఉన్నతాధికారుల బృందం గతంలో ఒడిశాలో పర్యటించి నాలుగు ప్రదేశాలను పరిశీలించిందని వివరించారు. 800 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు. సంబంధిత భూములకు సంబంధించిన ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కావాలని కోరారు. దీనిపై స్పందించిన శ్రీ హేమంత్ శర్మ సింగరేణి పరిశీలించిన స్థలాలపై ఇడ్కో సీజీఎం(ల్యాండ్) సరోజ్ కుమార్ సేథీతో మాట్లాడారు. సింగరేణికి సహకారం అందించాలని సూచించారు. అనంతరం ఒడిశాలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ సుశాంత్ నందాను సింగరేణి సీఎండీ కలిశారు. అటవీ భూమిని బదలాయించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం సింగరేణి సీఎండీ మాట్లాడుతూ.. అటవీ భూమి బదలాయింపు జరిగితే మూడు నెలల్లో బొగ్గు ఉత్పత్తి మొదలవుతుందని పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ ప్లాంట్ ను ఒడిశాలో ఏర్పాటు చేస్తే సంస్థకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నైనీ జీఎం తుమ్మలపల్లి శ్రీనివాసరావు, జీఎం (ఎస్టేట్స్) బండి వెంకటయ్య, చీఫ్ ఆఫ్ పవర్ ప్రాజెక్ట్స్ విశ్వనాథరాజు, ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.మజుందార్, ఎస్ఈ(మైనింగ్) ప్రవీణ్ కశ్యప్ తదితరులు సీఎండీ వెంట ఉన్నారు.



## మల్యాల లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య మల్యాల**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బి ఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో కి చేరడంతో మల్యాల మండల కేంద్రంలో సోమవారంమండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మల్యాల బ్లాక్ చౌరస్తా వద్దబిఆర్ఎస్ శ్రేణులుజగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్బంగా నూకపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు బోయిన్పల్లి మధుసూదన్ రావుమాట్లాడుతూరాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన పక్కన పెట్టి, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడమే ఎజెండాగా పెట్టుకున్నారని అన్నారు. ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వదిలేసి, ఫిరాయింపులను సీఎం ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, రాన ున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఎంద రు ఎమ్మెల్యేలలు, నాయకులు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీకి నష్టం ఉండదని, కార్య కర్తలు, ఉద్యమకారులు పార్టీని ముందుకు నడిపిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరే వారందరూ తమ స్వార్థ ప్రయోజనాల కోసమేనని విమరి శ్ంచారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, మల్యాల టౌన్ అధ్యక్షులు గడ్డం రాజేశం, కొండగట్టు డైరెక్టర్లు పోచ మల్ల ప్రవీణ్, కొంక నర్సయ్య,మండలకో అప్షన్ సభ్యులు అజార్, బిఆర్ఎస్ నాయకులు రియాజ్, అమీర్ అనిల్ రెడ్డిడిష్ మల్లేశం తాటి పెల్లి బెజ్జంకి చిన్న దుర్గయ్య రంజిత్ కోరుట్ల రవీందర్ సంగసత్యం పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న ఎస్సై సందీప్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల ఎస్సై సందీప్ అతని సిబ్బంది తొ కలిసి సోమవారం పెట్రోల్లింగ్ చేస్తు%శీ%డగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని ట్రాక్టర్ ను సిజు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని తెలిపారు.ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా ఇసుకను తరలిస్తున్నట్లయితే ఆ వాహనాలను సిజు చేసి సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై సందీప్ తెలిపారు.



## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**- ప్రైవేటు కళాశాల యజమానుల సంఘం డిమాండ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం ఆయా కళాశాలల యాజ మాన్య సంఘ సభ్యులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయక పోవడంతో కళాశాలలు ఆర్థికంగా నష్టాల్లో మునిగిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో జూన్ 19న హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో రాష్ట్ర స్థాయిలో శాంతి దీక్ష చేసినా ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు నిధుల విడుదల లేదా ప్రభుత్వం నిధులు విడుదల చేసే వరకు విద్యార్థుల నుండి పూర్తి ఫీజు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ప్రజావాణిలో జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ యాద రామకృష్ణ, శాతవాహన యూనివర్సిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నలంద డిగ్రీ కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు కోరుట్ల అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, జగిత్యాల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండంట్ ముసిపట్ల రాజేందర్, మెట్ పల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండంట్ వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

## తప్పుడు ధ్రువపత్రాలతో భూమి పట్టా చేసుకున్న వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూములు కబ్జా చేస్తున్న సంఘటనలు ఒక్కొక్కటి బయటపడుతూ ప్రజలని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల జిల్లా లో జరిగిన పలు సంఘటనలపై కేసులు నమోదు కాగా బాధితులు ఒక్కొక్కరుగా పోలీసులను ఆశ్రయిస్తున్నారు. బుగ్గారం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 12 లో తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, సాక్షుల సంతకాలు కూడా ఫోర్జరీ చేసి 4 గుంటల భూమిని ఓ వ్యక్తి అక్రమంగా పట్టా చేసుకున్నాడని బాధితుడు తిరునగరి శ్రీనివాస్ బుగ్గారం ఎస్ ఐ శ్రీధర్ రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశాడు. అయితే ఆయా కేసుల్లో తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించడానికి సంబంధిత అధికారుల్లో కొందరి సహకారం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఘనంగా మున్సిపల్ కమిషనర్ జన్మదిన వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టాన మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ ల జన్మదిన సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి జన్మదిన వేడుకల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, 3 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ,6 వ వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత మురళి లు శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించారు. అదేవిధంగా పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



## రైతులకు రుణమాఫీ ప్రకటన పై నాయకుల హర్షం

**- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

**సూర్య,రాయికల్**

ఏక కాలంలో రైతులకు రెండు లక్షల ఋణ మాఫీ కి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపిందున కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి రవీందర్రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి,మండల నాయకులు దివాకర్ రెడ్డి, మున్ను, బాపూరపు నరసయ్య,తలారి రాజేష్, గంగాధర్, రమేష్ నాయక్, బాలరాజు, లక్ష్మీనారాయణ,ఆదిరెడ్డి,స్వామి రెడ్డి,చింతలపల్లి గంగారెడ్డి,సంషీర్,రాజేష్, తిరుపతి, శ్రీనివాస్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు బైక్ ఢీ

**- రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు**

**సూర్య ఎండపల్లి 01**





ఆర్టీసీ బస్సు బైక్ ఢీ కొన్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం రాత్రి మండలంలోని గోదావరిఖని రాజారాం పల్లి రహదారిపై మారేడుపల్లి ఉండేడ గ్రామ స్టేజి కి మధ్యలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ధర్మారం నుండి గోదావరిఖని కి వెళుతున్న ఆర్టీసీ బస్సు మారేడుపల్లి గ్రామం వద్దకు రాగా ముంజంపల్లి గ్రామానికి చెందిన సట్ట రాజయ్య (50) రాజారాంపల్లి వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ఎదురె దురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న రాజయ్య కాలుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సహకారంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

## - ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

## -సంజయ్ కుమార్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

జగిత్యాల ఎమ్మెల్యేగా బీ ఆర్. ఎస్ పార్టీ నుండి గెలుపొందిన సంజయ్ కుమార్ అప్రజాస్వామికంగా కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరశిస్తూ.. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం బీ. ఆర్. ఎస్ నాయకులు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ.. వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ.. గతంలో పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు ఇతర పార్టీలో చేరితే వారిని భర్తరఫ్ చేయాలని శాసన సభ స్పీకర్ ను కోరిన సీ. ఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు చేస్తున్నాదేమిటని ప్రశ్నించారు. బీ. ఆర్. ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను అప్రజాస్వామిక పద్ధతిలో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. శాసన సభ స్పీకర్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే



ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలువాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేఖంగా బీ. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను పెద్దఎత్తున చెపడుతామని హెచ్చరించారు. అలాగే రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి పలు చోట్ల మహిళల పై అఘాయిత్యాలు పెరిగిపోయాయాని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళలు న్యాయం కోసం వెళితే కాంగ్రెస్ నాయకుల బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న దుస్థితి మంథని నియోజకవర్గంలో నెలకుందని ఆరోపించారు. ఇదే మంథని నియోజకవర్గంలోని మహాదేవ్ పూర్ మండలంలో ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఓ పోలీస్ ఉన్నతాధికారి మహిళ కానిస్టేబుల్ కు రివాల్వార్ చూపించి బెదిరించి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటనలే కాకుండా రాష్ట్రంలో పలు చోట్ల ఇలాంటి దురాఘతాలు జరిగినవి ఇంకెన్నో ఉన్నవని ఆరోపించారు. సీ. ఎం రేవంత్ రెడ్డి హెూం శాఖ కు మహిళ మంత్రిని నియమించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, సిద్దిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఏ. ఎం. సి మాజీ డైరెక్టర్ గుర్రం లక్ష్మీమల్లు, బీ. ఆర్. ఎస్ సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్, నాయకులు ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్, చొప్పరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



2024-25 విద్యా సంవత్సరానికి గాను క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం కమాన్ పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ నెల 26వ తేదీ లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాదికారి టి. సురెందర్ కుమార్ మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఐ. విజయ్ కుమార్ తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనదలచిన వారు ప్రస్తుతం 2024 - 25 సంవత్సరంలో 4 వ తరగతి చదువుతూ తేది 01-09-2015 నుంచి 31-08-2016 మధ్యలో జన్మించిన వారై ఉండాలని, ఎంపికలో పాల్గనే విద్యార్థులు 3 వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, స్టడీ. సర్టిఫికెట్లలో ఈ నెల 26 వ తేదీన పాఠశాల క్రీడా మైదానం నందు కమాన్పూర్ మండల కోఆర్డినేటర్ బండి రేణుక కి రిపోర్టు చేయాలని తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 27, 28 తేదీ లలో జిల్లా స్థాయిలో జరిగే ఎంపిక పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.



## అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రారంభం

### - తొలిరోజు 150 మందికి అన్నదాన సేవలు

### - అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు : తోట లహరి

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో సోమవారం సామాజిక సేవే లక్ష్యంగా "అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ"ను నిర్వాహకులు తోట లహరి ప్రారంభించారు. ఈ నేప థ్యంలో అన్నపూర్ణ సేవా సంస్థ అధ్వర్యంలో తొలిరోజు 150 మంది అన్నార్థులకు అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు తోట లహరి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే సామాజిక స్పృహ తో "అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ"ను నెలకొల్పడం జరిగిందని,తొలి రోజున పల్లేర్ల శేఖర్,పార్వతి భీమేశ్-లాస్య,ఎద్దండి రాజు- సరళ (సంవత్సర దాతలు), తోట లక్ష్మి దాతల సహకారంతో 150మంది అన్నార్థులకు, పేదలకు,భక్తులకు,యాచకులకు అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రతిరోజూ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఎవరైనా దాతలు పేదలకు అన్నదానం చేయాలనే సంకల్పం ఉన్నవారు మా స్వచ్ఛంద సంస్థను సంప్రదించాలని కోరారు.అనంతరం అన్నపూర్ణ స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులకు ఆమె శుభాకాంక్షలతో పాటు ధన్యవాదాలు తెలిపారు. తొలిరోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సంస్థ సభ్యులు తోట రాజేష్,ఎద్దండి రాజు, కూరగాయల మధు,కోరెపు నరేష్,నేరెళ్ళ అఖిల్ గౌడ్,రవి ప్రిన్స్,చంద్రగిరి రాజేష్, జితేందర్,తోట శ్రీకాంత్ లతో పాటు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ యువసేన మాజీ అధ్యక్షుడి రక్త దానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలకీ చెందిన పొన్నం సదయ్య అనారోగ్యం తో కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ అనారోగ్యం తో చికిత్స పొందుతున్నాడు. అతనికి ఆపరేషన్ కొరకు ఏ పాజిటివ్ రక్తం, ప్లేట్ లెట్స్ అవసరం ఉంటుందని డాక్టర్లు తెలుపగా, వారి కుటుంబ సభ్యులు రక్తం కోసం ఛత్రపతి శివాజీ యువసేన వారిని సంప్రదించారు. ఛత్రపతి శివాజీ యువసేన మాజీ అధ్యక్షులు మల్యాల శేఖర్ వెళ్లి రక్త కణాలు ప్లేట్ లెట్స్ దానం చేశారు. రక్త దానం చేసిన శేఖర్ కు సదయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్బంగా ఛత్రపతి మల్యాల శేఖర్ మాట్లాడుతు, "ఒక్కసారి రక్త దానం చేయండి ఆ మానసిక సంతృప్తి యే వేరు"అని, యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

## 25న రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అనంతపూర్ మండలం గుండారం గ్రామంలోని రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రైతులకు రైతు భరోసా స్కీం పై అవగాహన కల్పించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గారు మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ అగ్రికల్చర్ లు రైతులతో ముఖాముఖి మాట్లాడి రాబోవు రైతు భరోసా స్కీం యొక్క మార్గదర్శకాలు ఏ విధంగా అమలు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందో ,రైతుల అభిప్రాయాలు సేకరించి వారి సూచనలు , సలహాలు తెలుపుతారన్నారు. కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో హాజరుకావాలని సూచించారు.

## తాళం వేసిన ఉన్న ఇంట్లో చోరీ

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో అర్ధరాత్రి తాళం వేసిన ఉన్నా ఇంట్లో చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధ రాత్రి తెడ్డు రమేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇల్లు తాళం పగల గొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. కాగా 8 తులాల బంగారము, రూపాయిలు 2 లక్షలు దొంగిలించిన్నట్లు వారు పేర్కొన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని, క్లూస్ టీంతో కోరుట్ల సీఐ పరిశీలించారు.



## పలువురు కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకురాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన పలువురు కుటుంబాలను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి పరామర్శించారు. రాయికల్ పట్టణానికి చెందిన జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి తుమ్మ రాజేశం తల్లి అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు అలాగే రాయికల్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బన్న సంజు కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈమె వెంట రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, పట్టణ ప్రధాన కార్యదర్శి బొడుగం శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి సామల్ల సతీష్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు బన్న సంజీవ్,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసం రమ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు సామల్ల అంజలి,కునారపు భూమేష్, సింగని సతీష్,ఎల్ల గౌడ్,కొడిమ్యాల రామకృష్ణ, అందే శంకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలచే సామూహిక హారతి కార్యక్రమం

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామం శ్రీ హనుమాన్ దేవాలయంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో సామూహిక హారతి కార్యక్రమం నిర్వహించారు.ఆలయాలను కేంద్రంగా చేసుకొని సామూహిక హారతి, దార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ధర్మ జాగరణ సమితి కార్యకర్త తిరుకోవెల సురేందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూధర్మం,సంస్కృతి విలువల గురించి ప్రచారం చేయాలనీ అన్నారు.భవిష్యత్తు తరాలకు హిందూధర్మాన్ని కాపాడు కావాలంటే సమిష్టిగా కృషి చేయాలనీ అన్నారు.అనంతరం మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.ఇందులో దేవాలయ అర్చకులు శ్రీనివాస్,పందిరి లక్ష్మినర్సయ్య,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ స్వప్న,జ్యోత్స్న,కవిత భక్త జనులు పాల్గొన్నారు.

## సర్ప రాజ్ పూర్ గ్రామంలో కరెంట్ షాక్ తో ఒకరి మృతి

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పూర్ గ్రామంలో కరెంట్ షాక్ తో ఒకరి మృతి సంఘటన చోటు చేసకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం కేవి విద్యుత్ తీగలు తగిలి కొక్కు నడిపి గంగారాం (50) అనే వ్యక్తి సోమవారం మృతి చెందారు . మృతునికి ఉన్నా మేకల షెడ్డు వర్షానికి నీరు షెడ్డు లోకి వస్తుండడంతో ఆ షెడ్ ను మరమ్మత్తు చేసే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు తెలిసింది. గంగారాం మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలోకి మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నారు.

## సొంత ఖర్చులతో బ్రిడ్జిపై మట్టిని తొలగించిన సారయ్య గౌడ్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం, కూనారం గ్రామాల మధ్యన గల బ్రిడ్జిపై స్వచ్ఛందంగా మట్టిని ట్రాక్టర్ సహాయంతో బ్రిడ్జిపై ఉన్న మట్టిని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తొలగించారు.

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో గంగారం,కూనారం గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జిపై గత కొన్ని సంవత్సరాలుగా బ్రిడ్జిపై మట్టి పేరుకపోవడంతో బ్రిడ్జిపై వర్షపు నీరు నిలిచి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మానవ దృక్పథంతో తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ సహాయంతో బ్రిడ్జిపై ఉన్న మట్టిని తొలగించారు. మట్టిని తొలగించిన సారయ్య గౌడ్ కు వాహనదారులు రెండు గ్రామాల గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేకుల రఘు, బైరి రవికుమార్ గౌడ్, నేదురు రమేష్, ఓదెలు, అశోక్, తదితరులు ఉన్నారు.



# భూసార పరీక్షతో సాగుకు జీవం

## - మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష

**సూర్య జూలపల్లి**

భూమిలోని పోషకాలు, లోపాలను తెలుసుకుని అందుకు అవసరమైన విధంగా ఎరువులు వాడుతూ సాగు చేసినప్పుడే రైతులకు ఆశించిన ఫలి తాలు వస్తాయని మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష అన్నారు.సోమవారం జూలపల్లి గ్రామంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం చాలా ంది రైతులు సాగు సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో దిగుబడులు కోల్పోతున్నారని రైతుకు తోచిన విధంగా వ్యవసాయం చేయ డం,ఏటా ఒకే రకమైన పంటలు సాగు చేయ డం, విచక్షణా రహితంగా మందులు, ఎరువులు వినియోగించడం, తదితర కారణాలతో వ్యవసాయంలో ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నాని ప్రభుత్వం ఈ సంవత్సరం జూలపల్లి మండలంలో ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని రైతులకు భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనా సేకరణ, పరీక్షలు చేయించుకునే విధానం, వాటి ఆధారంగాపంటలు సాగు చేసే పద్ధతిపై అవగాహన కల్పిస్తు రైతులకు అవసరమైన



సలహాలు,సూచనలు అందిస్తామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

**మట్టి నమూనాల సేకరణ విధానం**

భూమిలో రకాలను బట్టి ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకూ ఒక నమూనాను సేకరించాలి. మట్టి నమూనాలను సేకరించాల్సిన భూమి రంగు, ఎత్తు, వాలును బట్టి చౌడు వంటి సమస్యలను కూడా దృష్టిలో ఉంచుకొని భాగాలుగా విభజించాలి. వేరు చేసిన భాగాలను వేరువేరు భూములుగా గుర్తించి ప్రతీ భాగం నుంచి వేరువేరు నమూనాలుసేకరించాలి. నమూనా తీయాల్సిన చోట చెత్తాచెదారం లేకుండా చేతితో పక్కకు తోయాలి. నాగలి సాలు పోయేంత వరకు ఆరు అంగుళాల లోతు మేర %జ% ఆకారంలో తవ్వాలి. ఇలా తవ్విన గుంతలో నుంచి అరకిలో మట్టి సేకరించాలి. మొత్తం మట్టిని కలిపి వాటిలో ఉండే రాళ్లు, వేర్లు, కొయ్యలు, చెత్తను శుభ్రం చేసుకోవాలి. మట్టి తడిగా ఉంటే నీడలో ఆరబెట్టుకోవాలి. ఆ తర్వాత మొత్తం 9 మట్టిని నాలుగు భాగాలుగా ఉంచి రెండు భాగాలు తీసివేయాలి. మిగిలిన రెండు భాగాల్లో అరకిలో ఉంచుకోవాలి. ఈ మట్టిని శుభ్రమైన సంచిలోగానీ, గుడ్డ సంచిలోకానీ నింపుకోవాలి.రైతు పేరు, సర్వే నంబర్, ఊరు, వంటి వివరాలు రాసి అందులో ఉంచాలి.గ్రామాల్లో క్లస్టర్ వారీగా మొత్తం సేకరించిన 4088 మట్టి నమూనాలను ఆయా సిబ్బంది భూసార పరీక్షా కేంద్రానికి పంపుతారు. వీటిని ప్రయోగశాలల్లో పరీక్షించిన అనంతరం ఫలితాలను రైతులకు అందిస్తారు. పరీక్షల్లో వచ్చిన ఫలితాలను బట్టి పొలాల్లో నెలకొన్న సమస్యలు, అనుసరించాల్సిన పద్ధతులు, ఎరువుల మోతాదులు, ఇతర వివరాలను సంబంధిత వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో రైతులు కళ్లెం దామోదర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,గడ్డం రాంరెడ్డి,గుమ్మడి తిరుపతి,పెంచాల రాజయ్య,బండి రాజయ్య,ఏఈఓ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ సమస్యల నియంత్రణకు చర్యలు ....

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సీజనల్ సమస్యల నియంత్రణకు పటిష్ట చర్యలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం వానాకాలం సీజనల్ సమస్యల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 5 సీజన్ల డేటా ప్రకారం లోతట్టు ప్రాంతాలు, నీటి నిల్వ అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి , అక్కడ డీ-వాటరింగ్ చేసే ప్రణాళికలు కార్యాచరణ ను సిద్ధం చేయాలని, అవసరమైన మేర నీటిని పంపింగ్ చేసే మోటార్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లకు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓపెన్ డ్రై, నిరుపయోగమైన బావులు గుర్తించి వాటికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇలా వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలు నీటి వనరులను తనిఖీలు చేస్తూ అవసరమైన మేర మనమత్తులు చేయాలని, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ఫార్మర్లను, చెక్ చేయాలి అని అధికారులను ఆదేశించారు. పట్టణాలలో, గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే త్రాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాలు, మోడల్ పాఠశాలలు, కేజీబీవీలను పంచాయతీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడి పారిశుధ్యం, పరిసరాలు, పిల్లలకు సరఫరా చేసే ఆహారం వాటిని పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. వానాకాలంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యం అని అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. మున్సిపాలిటీలలో ఎమర్జెన్సీ రెస్క్యూ బృందం ఏర్పాటు చేసుకోవాలని, పారిశుధ్య ఇతర సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమీషనర్లు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య రుద్రంగి**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరికపై నిరసన వ్యక్తం చేస్తూ రుద్రంగి మండల కేంద్ర ంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యేగా రెండు సార్లు అవకాశం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# నేడు రైతు నేస్తం సదస్సులు

## - వానాకాలంలో సాగు పై సలహాలు
## - రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
## - జిల్లా వ్యవసాయ అధికారి: భాస్కర్

**సూర్య,వేములవాడ రూరల్**



వానాకాలం సీజన్లో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై జిల్లాలోని రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సలహాలు, సూచనలు అందిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట రైతు వేదికల్లో ఉదయం 10 గంటల నుంచి 11.10 గంటల దాకా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వానాకాలంలో విత్తనాల ఎంపిక, సాగు పద్ధతులు, రైతుల అనుభవాలు, శాస్త్రవేత్తలు సలహాలు అందిస్తారని వెల్లడించారు. జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగిత్యాల ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సిరిసిల్లలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.తెలంగాణ రాష్ట్ర పరిపాలన మరిచి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కేవలం పిసిసి ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను బలవంతంగా పార్టీలోకి చర్చుకుంటున్నారని పేర్కొంటూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద డాక్టర్ సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ మాట్లాడుతూ ప్రజా పాలన గాలికి వదిలేసి ఎమ్మెల్యేల ఇళ్లచుట్టు ప్రదక్షిణాలు చేస్తూ వారిని బెదిరించి , ప్రలోభ పెట్టి కాంగ్రెస్ లో చేరే విధంగా ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.ఇన్ని రోజులు బిఆర్ఎస్ పార్టీలో మంచి పదవుల అనుభవించి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే అవకాశ వాదుల్లాగా పోచారం శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరారని మిమ్మల్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ క్షమించదన్నారు.ఎమ్మెల్యేలుగా గెలవలేని మిమ్మల్ని రాజకీయ భిక్ష పెట్టిన కేసీఆర్ కు ద్రోహం తల పెట్టారని,భవిష్యత్తులో దీనికి తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కంచర్ల రవి గౌడ్,మెట్టె సాయి దీపక్, ఎస్కే సికిందర్,కనుకుంట్ల వెంకటరమణ,వలబోజు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# పజావాణి దరఖాస్తుదారుల కోసం ఉచిత భోజన సౌకర్యం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే వారి కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో అదనపు కలెక్టర్ లు జె అరుణశ్రీ, జి.వి శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకునే వారి కోసం ఏర్పాటుచేసిన మొబైల్ ఉచిత భోజన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేవారు వారికోసం ఏర్పాటుచేసిన ఉచిత భోజన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా భోజనం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన లైన్స్ క్లబ్ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎరబాటి వెంకటేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ కావేటి రాజగోపాల్, లయన్ సాదుల వెంకటేశ్వర్లు, లయన్ బండ బాబురావు, లయన్ బాల్కిషన్ జకోటియా, వేల్పుల రమేష్, మీసాల సత్యనారాయణ, రాంరెడ్డి, పయ్యావుల కొమురయ్య, రాంకిషన్, తూము రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ భీంకర్ రాజన్న ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బండి దేవదాస్, పడిగల రాజు, జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు,తంగళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్,కందుకూరి రామ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ పులి గంగయ్య తెలంగాణ ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పులి గంగయ్య మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేయడానికి, పేద విద్యార్థుల నాన్యమైన విద్య అందించేందుకు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్ అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, అరవింద్, వాణి, రాజిరెడ్డి, రాజు, సుమన్, సునీత, కృష్ణ, నిరజ, నవత, నిహారికలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 30న వెలమ సంక్షేమ సర్వసభ్య సమావేశం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఈనెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా వెలమ సంక్షేమ సంఘం సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిక్కాల రామారావు తెలిపారు.సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో జరిగే సర్వసభ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘ సభ్యులు సకాలంలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు.సంస్థ మనుగడకు అమూల్యమైన సలహాలు,సూచనలను ఇచ్చి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని చిక్కల రామారావు కోరారు.